నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

1

ఆదిలాబాద్

సోమవారం | సెప్టెంబర్ 16 2024 | www.navatelangana.com

సమస్యల పరిష్కారం కోసమే ఫోన్ ఇన్

నవతెలంగాణ- ఉట్నూర్



గ్రామాల్లో నెలకొన్న వివిధ సమస్యలను నేరుగా ప్రజల నుంచి తెలుసుకొని వాటిని పరిష్కరించడమే లక్ష్యంగా ఫోన్‌ఇన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో ఫోన్ ఇన్ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఉట్నూర్, జన్నారం, కడెం, పెంబి,ఇంద్రవెల్లి, తదితర మండలాలోని వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు,ఉద్యోగులు,విద్యార్థులు వివిధ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. సీసీ రోడ్లు, డ్రైనేజీ సమస్యలు, ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలు, వంతెనలు, పాఠశాలల్లో ప్రహరీగోడలు తదితర వాటిని నిర్మించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సానుకులంగా స్పందిస్తూ... సమస్యలను దశల వారీగా పరిష్కారిస్తామన్నారు.ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని వాటిని పరిష్కరించడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు.

గ్యాస్ సిలిండర్ సబ్సిడీ కార్డుల అందజేత

నవతెలంగాణ-కడెం



మండలంలోని అంబారిపేట్ గ్రామపంచాయతీలో రాష్ట్ర ప్రభుత్వం 6 గ్యారంటీలో భాగంగా 500కే గ్యాస్ సిలిండర్ సబ్సిడీ మంజూరు కార్డులను రేషన్ డీలర్ ప్రసాద్,గ్రామ కాంగ్రెస్ నాయకులు లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారంటీలను విజయవంతంగా అమలు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొప్పుల లక్ష్మీ లచ్చన్న,మాజీ ఎంపిటిసి కట్ల సింధుజ సాగర్,మాజీ సర్పంచ్ బొలిశెట్టి సత్తన్న,మాజీ సర్పంచ్ రెంకల రాజన్న,మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు తాళ్లపెల్లి రమేష్, ఖానాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ రేంకల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

క్రమశిక్షణ, దేశ భక్తి ఎన్‌సీసీతోనే సాధ్యం

- ఎన్సీసీ కమాండింగ్ ఆఫీసర్ కల్నాల్ వికాస్ శర్మ

నవతెలంగాణ-ఆదిలాబాద్ టౌన్

క్రమశిక్షణ, దేశభక్తి ఎన్‌సీసీతోనే సాధ్యమవుతుందని ఉమ్మడి జిల్లా ఎన్‌సీసీ కమాండింగ్ ఆఫీసర్ కల్నాల్ వికాస్ శర్మ అన్నారు. ఆదివారం పట్టణంలోని వైటీసీ కేంద్రంలో నిర్వహించిన తెలంగాణ 32 బెటాలియన్ సీఏటీసీఐ 7వ శిక్షణ శిబిరానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై అట్టహాసంగా ప్రారంభించారు. పది రోజుల పాటు కొనసాగే శిక్షణకు కల్నాల్ వికాస్ శర్మ పాల్గొని కెడెట్లకు దిశా నిర్దేశం చేశారు. ముందుగా కెడెట్ల నుంచి గౌరవ వందనం స్వీకరించి శిబిరం, ఎన్‌సీసీ కెడెట్ల అవసరాలను తెలియజేశారు. ఈ సందర్భంగా కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ వికాస్ మాట్లాడుతూ దేశ రక్షణ కోసం ఎన్‌సీసీ స్థాపించబడిందన్నారు. బ్రిటిష్ కాలం నుంచే యూనివర్సిటి కెడెట్ పేరున కొనసాగేదని, 1947లో దీనిని ఎన్‌సీసీగా పేరు మార్చడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం ప్రపంచంలోని కొన్ని దేశాల్లో యుద్ధ పరిస్థితులు కొనసాగుతన్నాయని తెలిపారు. పది రోజుల పాటు జరిగే శిక్షణలో కెడెట్లు మంచి ప్రతిభ కనబర్చాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఓలు జగ్ రాం అంతర్వేది, గాలి అశోక్, స్వామి, పూర్ణచందర్, రజిత, రాజేశ్వరి, శ్రీనివాస్, సాయినాథ్, వినోద్, కేర్ టెకర్ లు ఉమేష్ కుమార్ పాల్, నరేందర్ పాల్గొన్నారు.

రెండు లక్షల రుణమాఫీ చేయాలి

నవతెలంగాణ- ఖానాపూర్

ప్రభుత్వం 2 లక్షలకు పైబడి ఉన్న రైతులకు వెంటనే రుణమాఫీ చేయాలని రైతు సంఘం అధ్యక్షులు హపవత్ రాజేందర్ అన్నారు. స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రెండు లక్షల వరకు,పైన ఉన్న వారికి ఆగస్ట్ 15 లోపు పూర్తి స్థాయిలో రుణమాఫీ చేస్తామని చెప్పిన ప్రభుత్వం సెప్టెంబర్ గడుస్తున్నా మాఫీ చేయకుండా తాత్సారం చేయడం విడ్డూరంగా ఉందన్నారు. కొందరు రైతులు రెండు లక్షల పైన ఉన్న డబ్బులు కూడా కట్టుకున్న వారికి రుణమాఫీ కాలేదని చెప్పారు. పేద, పెద్ద తెడా లేకుండా రైతు పేరిట ఎన్ని లక్షల రుణం ఉన్నా 2 లక్షల వరకు రుణమాఫీ చేస్తే బాగుంటుందని చాలామంది రైతులు అభిప్రాయపడుతున్నారని ఆయన అన్నారు. కుటుంబంలో ఇద్దరు, ముగ్గురు ఎంతమంది రుణం తీసుకున్న అందరికీ కలిపి 2 లక్షలు మాఫీ చేసిన సంతోషించే వారమని చెప్పారు.

ఐక్యంగా ఉంటూ రిజర్వేషన్లు సాధించుకుందాం



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

రిజర్వేషన్ల సాధన కోసం ఐక్యంగా ఉంటూ వాటిని సాధించుకునేలా కార్యక్రమాలు చేపడుతున్నామని రెడ్డి సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి గోపిడి రాంరెడ్డి అన్నారు. గణేష్ నవరాత్రులను పురస్కరించుకోని ఆయా రంగాల్లో విశేష సేవలు అందిస్తున్న రెడ్డి కులస్తులను అధ్యక్షుడు నల్ల నారాయణ రెడ్డితో కలిసి సత్కరించారు. అనంతరం వారు ఏ రంగంలో సేవలు అందిస్తున్నారో తెలియజేస్తూ మరింతగా రాణించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా గోపిడి రాంరెడ్డి మాట్లాడుతూ పదిశాతం రిజర్వేషన్ కోసం ఉద్యమాలు చేయడంతో కేంద్ర ప్రభుత్వం ఇచ్చినా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడం లేదని తెలిపారు. కలిసి కట్టుగా ప్రభుత్వంపై పోరాడి సాధించుకోవాలన్నారు. ఐక్యతను పెంచడంలో భాగంగానే అనుబంధ సంఘాలను మమేకం చేసేలా కార్యక్రమాలను చేపడుతున్నట్లు వివరించారు. రిజర్వేషన్లు వస్తే విద్య, ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగుపడుతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో రెడ్డి సంక్షేమ సంఘం నాయకులు, పాల్గొన్నారు.

టీపీసీసీని కలిసిన ఆత్రం సుగుణ



నవతెలంగాణ-ఉట్నూర్

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నూతన అధ్యక్షుడుగా ప్రమాణ స్వీకారం చేసిన మహేష్ కుమార్‌గౌడ్‌ను కాంగ్రెస్ ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆత్రం సుగుణ ఆదివారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. నూతన అధ్యక్షునిగా ఎన్నిక సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేసి, శాలువాతో ఘనంగా సత్కరించి, జ్ఞాపికను బహుకరించారు. మహేష్ కుమార్‌గౌడ్ నాయకత్వంలో ఆయన మార్గదర్శకాలకనుగుణంగా నడుచుకుంటానని తెలిపారు. ఆయన సలహాలు సూచనలు పాటిస్తూ నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి తగిన విధంగా కృషి చేస్తానన్నారు. ఆయన ఆదేశాలను శిరసావహిస్తూ పార్టీ క్యాడర్‌కు తగిన దిశానిర్దేశం చేస్తూ, రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేస్తానని తెలిపారు.

పేకాట స్థావరంపై దాడి

నవతెలంగాణ-బేల

బేల గ్రామ శివారులో పేకాట ఆడుతున్నారన్న సమాచారం మేరకు ఆదివారం బేల ఎస్సై తమ పోలీసు సిబ్బందితో పేకాట ఆడుతున్న ప్రదేశానికి వెళ్లి ఆ స్థావరంపై దాడి చేయగా, ముగ్గురు పేకాట ఆడుతున్న వారిని అదుపులోకి తీసుకొని, ముగ్గురు వ్యక్తుల నుంచి రూ.10వేల 800 నగదు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్టు ఎస్సై రాధిక తెలిపారు.

బీసీ కమీషన్ సభ్యురాలికి సన్మానం

నవతెలంగాణ-నిర్మల్

ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీ కమీషన్ సభ్యురాలుగా నియమించబడిన ఓయూ జేఏసీ నాయకురాలు తెలంగాణ ఉద్యమకారిణి రంగు బాలలక్ష్మిగౌడ్‌ని ఆదివారం గౌడజన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ, జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మోకుదెబ్బ జాతీయ అధ్యక్షులు అమరవేణి నర్సాగౌడ్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం నిర్మల్ జిల్లా అధ్యక్షులు అనుముల భాస్కర్, బీసీ నాయకులు దరూరి యోగానందచారి, రంగు శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

గణపతి నిమజ్జన ఉత్సవానికి పటిష్ట బందోబస్తు

- మల్టీ జోన్ వన్ ఐజి ఎస్.చంద్రశేఖర్ రెడ్డి
- ఎస్పీతో కలిసి సిబ్బందికి దిశా నిర్దేశం

నవతెలంగాణ-ఆదిలాబాద్ టౌన్

గణపతి నిమజ్జన ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని, నిమజ్జనానికి పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు మల్టీ జోన్ వన్ ఐజి ఎస్. చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. ఆదివారం పట్టణంలోని వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. ముందుగా సిబ్బంది ఆయనకు గౌరవ వందనం ద్వారా స్వాగతం పలికారు. అనంతరం జిల్లా ఎస్పీ గౌష్ ఆలంతో కలిసి డిఎస్పి లకు సీఐలకు గణపతి నవరాత్రి ఉత్సవాలు, నిమజ్జనం సందర్భంగా దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మల్టీ జోన్‌వన్ ఐజి ఎస్.చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజలందరూ ప్రశాంత వాతావరణంలో నవరాత్రి ఉత్సవాలను పూర్తి చేసుకున్నందుకు అదే విధంగా నిమజ్జన కార్యక్రమాన్ని కూడా ప్రశాంతంగా నిర్వహించాలని అన్నారు. ఎటువంటి అత్యవసర సమయంలోనైనా జిల్లా పోలీస్ యంత్రాంగం 24 గంటలు అప్రమత్తమై అందుబాటులో ఉంటుందని తెలిపారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ యంత్రాంగం పూర్తి అప్రమత్తతతో విధులను నిర్వర్తిస్తుందని, నిమజ్జన కార్యక్రమానికి 1000 మంది పోలీసు సిబ్బందితో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పట్టణంలో ప్రత్యేకంగా 11 సెక్టార్లను విభజించి ఎస్సై స్థాయి అధికారులను కేటాయించడం జరిగిందని తెలిపారు. ఏడు క్లస్టర్లను విభజించి సిఐ స్థాయి అధికారులతో పెట్రోలింగ్ గస్తీ నిర్వహిస్తూ పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. పట్టణంలో, జిల్లా వ్యాప్తంగా 200 సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగిందని వీడియోగ్రఫీ ద్వారా ప్రత్యక్షంగా 24 గంటలు పర్యవేక్షిస్తూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా 1600 గణపతి విగ్రహాల జియో టాగింగ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ బి సురేందర్ రావు, డీఎస్పీలు పోతారం శ్రీనివాస్, ఎల్ జీవన్ రెడ్డి, డి సురేందర్ రెడ్డి, ప్రసాద్, వన్ టౌన్ సీఐ సునీల్ కుమార్, కరుణాకర్, శ్రీనివాస్, ప్రణయ్ కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.



చరిత్ర నిర్మాణం ఇంజనీర్లతోనే సాధ్యం

- ఘనంగా ఇంజనీరింగ్ డే వేడుకలు



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

చరిత్ర నిర్మాణం కావాలంటే అది ఇంజనీర్లతోనే సాధ్యమవుతుందని, ఆ దిశగా జిల్లా ఇంజనీర్లు ఎదగాలని బోథ్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావ్ అన్నారు. ఆదివారం మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతిని పురస్కరించుకోని అర్కిటెక్ట్స్ ఇంజనీర్స్ అండ్ ఎల్టీపీఎస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇంజనీరింగ్ డేను ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని ఓఫంక్షన్ హాలులో నిర్వహించిన ఈ వేడుకలను మాజీ ఎమ్మెల్యే హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వందేమాతర గేయంతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. అంతకు ముందు ఇటీవల జడ్పీ డీఈ రఫతుల్లా మరణించిన నేపథ్యంలో ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాల మౌనం పాటించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావ్ మాట్లాడుతూ ప్రపంచలోనే అతిపెద్ద ప్రాజెక్టులను తయారు చేసిన మహానీయుడు మోక్షగుండం విశ్వేశ్వరయ్య అని కొనియాడారు. హైదరాబాద్ లో మూసి నది వల్ల వరదలు వచ్చి నష్టం మిగిలిస్తున్న సమయంలో ఆయన సూచనల మేరకు ఎన్నో బ్రిడ్జిల నిర్మాణాలు జరిగాయని గుర్తుచేశారు. సమాజంలో ఇంజనీర్ల పాత్ర ఎంతో కీలకమని, కాలానికి అనుగుణంగా పెద్ద ప్రాజెక్టులను చేస్తు ఇంజనీర్లు సమాజంలో వారి పాత్రను పోశిస్తున్నారని కొనియాడారు. జిల్లాలోని ఇంజనీర్లు కూడా మోక్షగుండంను ఆదర్శంగా తీసుకుంటూ ముందుకు సాగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఖమర్ అహ్మద్, ఆర్కెటిక్ట్ ఇంజనీర్స్ అండ్ ఎల్టీపీఎస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు అన్నదానం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి అడప యోగేశ్వర్, సయ్యద్ సాబీర్ అలీ, కొమ్మవార్ వేదాంత్, వికాస్, రాణి ఉన్నారు.

నవ చిత్రం.

నీటి చుక్క దూరని గూడు చూడు



జీవికి కూడు ఎంత అవసరమో గూడు కూడా అంతే ముఖ్యం. మనుషులే కాదు పక్షులు సైతం ఆవాసాన్ని ఏర్పాటుచేసుకుంటాయి. ఓ పిచ్చుక ఎంతో కష్టపడి తన గూడును అందంగా నిర్మించుకుంది. వర్షాకాలంలో వర్షంతో పాటు పాములు, ఇతర శత్రువుల నుంచి రక్షించుకునేందుకు పిచ్చుక నిర్మించుకుంది. ఒక్కో గడ్డి పోచతో తయారు చేసే ఈ గుళ్ళకు నెలల తరబడి సమయం పడుతుంది. ఈ పక్షులు అక్టోబర్ నెలలో గుడ్లను పెడుతాయి. వీటి గుడ్లను పాముల నుండి రక్షించుటకు కింద నీళ్ళున్న ప్రదేశముతో పాటు ముళ్లు కలిగిన రేగు, ఇతర ముళ్ళ చెట్ల మీదనే దీన్ని ఆవాసాన్ని ఏర్పరచుకుంటాయి. పిచ్చుకలు నిర్మించే గుళ్ళలో పాముల వంటి విష జంతువులు పోలేవు. విచిత్రమేమిటంటే మనిషి నిర్మించిన దాబా ఇల్లు అక్కడక్కడ కురుస్తోంది. కానీ ఈ పిచ్చుక నిర్మించిన గూళ్ళలో మాత్రం చుక్క నీరు లోపలికి దూరదు.ఇది ఈ పక్షి ప్రత్యేకత.

- జే. బాలాజీ, ఇంద్రవెల్లి

ప్రజా సమస్యల పరిష్కారానికి ఉద్యమించాలి

- ఆదిలాబాద్‌లో హైడ్రా చేపట్టాలి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్
- పార్టీ జెండా ఆవిష్కరించి.. మహాసభలు ప్రారంభం



నవతెలంగాణ- ఆదిలాబాద్ టౌన్

ప్రజా సమస్యల పరిష్కారం కోసం పార్టీ శ్రేణులు ఉద్యమించాలని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్, పార్టీ సీనియర్ నాయకులు బండి దత్తాత్రి పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణంలోని రణదీవెనగర్‌లో సీపీఎం పార్టీ శాఖ మహాసభలకు వారు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ముందుగా సీపీఎం పార్టీ సీనియర్ నాయకులు బండి దత్తాత్రి జెండాను ఆవిష్కరించారు. అనంతరం పార్టీ జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్ మహాసభలను ప్రారంభిస్తు పార్టీ కర్తవ్యాలను వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడేళ్లకు ఒక్కసారి జరిగే మహాసభలు గత కార్యక్రమాలను, సమీక్షించి భవిష్యత్తు మూడు సంవత్సరాల కాలంలో చేయబోయే కర్తవ్యాలను రూపొందిస్తారని అన్నారు. కేంద్రంలో నేడు అధికారంలో ఉన్న బీజేపీ ప్రజాసమస్యలు గాలికి వదిలేసిందన్నారు. ప్రజల మధ్య భావోద్వేగాలను రెచ్చగొట్టి పబ్బం గడుపుతుందన్నారని మండిపడ్డారు.దేశంలో పేదరికం రోజు రోజుకు పెరుగుతున్నా అరికట్టడంలో విఫలమైందని దుయ్యబట్టారు. నరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు లాభాలు చేకూర్చిందన్నారు. నల్ల డబ్బును వెలికితీసి పేదల ఖాతాలో వేస్తానన్న హామీ నీటి మీది రాతగా మిగిలిపోయిందని అన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతు రుణమాఫీ వందశాతం పూర్తి చేయాలని, ఇతర ఆరు గ్యారంటీలను పూర్తి స్థాయిలో అమలు చేయాలని అన్నారు. హైదరాబాద్ లో ఏర్పాటు చేసిన హైడ్రా ను ఆదిలాబాద్‌లో కూడా ఏర్పాటు చేయాలన్నారు. చెరువులు, కుంటలు, నాలాలతో పాటు ప్రభుత్వ భూములు ఆక్రమించుకున్న వారిపై కఠిన చర్యలు చేపట్టాలని, ప్రభుత్వ భూములు కాపాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఆర్.మంజుల, శాఖ కార్యదర్శులు లంక జమున, కోవ శకుంతల, ప్రజాసంఘాల నాయకులు ఆర్.సురేందర్, అగ్గిమల్ల స్వామి, టీ.సురేష్, విజయ, లక్ష్మి పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి అండగా ఉంటా

- ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



నవతెలంగాణ - ఇంద్రవెల్లి

మండలంలో ఇటీవల పందిని బైక్ ఢీకొని మృతి చెందిన హనుమాన్ కుటుంబానికి అండగా ఉంటానని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్ అన్నారు. ఆయన ఆదివారం మెండపల్లి గ్రామంలోని బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. మృతుడి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. పిల్లల చదువుకు తనవంతు బాధ్యత తీసుకుంటానని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన వెంట గ్రామస్తులు తదితరులు అన్నారు.

రద్దీకి అనుగుణంగా కొత్త బస్సులు ఏర్పాటుచేయాలి

నవతెలంగాణ- ఖానాపూర్

ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా కొత్త బస్సులను వెంటనే ఏర్పాటు చేయాలని ప్రగతిశీల మహిళా సంఘం(పీఓడబ్ల్యూ) రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా పీఓడబ్ల్యూ ఆధ్వర్యంలో ఆదివారం ఖానాపూర్ పట్టణ కేంద్రంలోని బస్టాండ్ ఎదుట ధర్నా చేశారు. అనంతరం సంతకాల సేకరణ చేసి బస్ స్టేషన్ ఆవరణలో ఈ సందర్భంగా ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నంది సమత, కె.లక్ష్మీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడంతో మహిళలు ఎక్కువ ప్రయాణాలు కొనసాగిస్తున్నారని తెలిపారు. ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా బస్సులు లేకపోవడంతో,బస్సులు కొరత ఏర్పడడంతో కిక్కిరిసిన జనంతో ఉక్కిరిబిక్కిరవుతున్నారని వివరించారు. వికలాంగులు, చంటిపిల్ల తల్లులు, పురుషులకు సీట్లు దొరకక అనేక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. మహాలక్ష్మి పథకంకు ముందు రోజుకు సగటున 45 లక్షల ప్రయాణికులు ప్రయాణం చేస్తే ఇప్పుడు సగటున 55 లక్షల మంది ప్రయాణాలు కొనసాగిస్తున్నారని వివరించారు. బస్సులు లేకపోవడంతో ఉన్న బస్సులో ప్రయాణీకులు, పెద్ద సంఖ్యలో ఎక్కడంతో ప్రమాదలు జరుగుతున్నాయని అన్నారు. రాష్ట్రంలో ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా కొత్త బస్సులను ఏర్పాటు చేయాలని బస్సులతో పాటు కొత్త ఉద్యోగాలు కూడా కల్పించాలని ఆర్టీసీ ఉద్యోగుల మీద పని భారం పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐఎంఎల్ మాస్ లైన్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి నంది రామయ్య, లక్ష్మీ, విజయ, సునీత, రమ తదితరులు పాల్గొన్నారు.



600 మందితో నిమజ్జనానికి బందోబస్తు ఏర్పాటు

- బాణసంచాకు అనుమతి లేదు
- 200 సీసీ కెమెరాలతో నిఘా
- డిఎస్పీ జీవన్ రెడ్డి



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

జిల్లాలో వినాయకుల నిమజ్జనానికి సంబంధించిన ఏర్పాట్లు పూర్తయ్యాయని పట్టణంలో 600 మంది సిబ్బందితో నిమజ్జన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు డీఎస్పీ జీవన్‌రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పట్టణంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పూర్తి అప్రమత్తతో జిల్లా పోలీసు యంత్రాంగం జిల్లా ఎస్పీ గౌష్ ఆలం ఐపిఎస్ ఆదేశాల మేరకు బందోబస్తు ప్రక్రియను 24 గంటలు అప్రమత్తతతో పర్యవేక్షించడం జరుగుతుందని పేర్కొన్నారు. పట్టణంలో దాదాపు 200 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి, నిరంతరం ఈ వీడియోగ్రఫీ నిర్వహిస్తూ, ప్రత్యేకంగా నిమజ్జనం రోజులలో డ్రోన్ కెమెరాలతో నిమజ్జన కార్యక్రమాన్ని పర్యవేక్షించడం జరుగుతుందని పేర్కొన్నారు. నిమజ్జన కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులకు ఫైర్ క్రాకర్స్, బాణా సంచాలను పేల్చడానికి అనుమతి లేదని పేర్కొన్నారు. నిమజ్జన కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొనే అవకాశం ఉన్నందున ప్రమాద సంభవించే అవకాశం ఉన్నందున వాటికి అనుమతి లేదని పేర్కొన్నారు. ఉల్లంఘించిన వారిపై పోలీసు చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. అదేవిధంగా డీజే ల యజమానులకు పోలీసు పరిమితిని మించి సౌండ్ సిస్టం లను ఏర్పాటు చేయకూడదని సూచించారు. ఏర్పాటు చేసిన వారి ఓనర్లపై యజమానులపై చర్యలు తీసుకోబడతాయని పేర్కొన్నారు. డీజెలలో ప్రత్యేకంగా లేజర్ లైట్ లను ఉపయోగించకూడదని వాటి వల్ల కళ్ళు పోయి అందత్వం వచ్చే ప్రమాదం ఉన్నందున వాటిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపయోగించకూడదని సూచించారు. నిమజ్జన కార్యక్రమంలో రోడ్డుపై ఏర్పాటు చేసిన ఎలక్ట్రిక్ వైర్ల వద్ద జాగ్రత్తలు పాటించాలని పేర్కొన్నారు.

పట్టణంలో ట్రాఫిక్ ఆంక్షలు

నిమజ్జనం రోజున ట్రాక్టర్ వాహనాలు నడిపే వ్యక్తులు, డ్రైవర్లు మద్యం సేవించకూడదని పేర్కొన్నారు. ట్రాక్టర్ యజమానులు వారి డ్రైవర్ల పై శ్రద్ధ వహిస్తూ మద్యం సేవించకుండా చూడాలని పేర్కొన్నారు. ప్రత్యేకంగా చెక్ పోస్టులను ఏర్పాటు చేసి బ్రీత్ అనలైజర్ ద్వారా డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టును నిర్వహిస్తామని పేర్కొన్నారు. నిమజ్జనం రోజున యువత మద్యం సేవించి వాహనాలను నడపకూడదు అని పేర్కొన్నారు. ప్రత్యేకంగా డ్రంక్ అండ్ డ్రైవ్ చెక్పోస్టను ఏర్పాటు చేసి పర్యవేక్షించడం జరుగుతుందని పేర్కొన్నారు. నిమజ్జనం రోజున సాయంత్రం సమయంలో ర్యాలీ ప్రారంభం అయిన తర్వాత ట్రాఫిక్ ఆంక్షలు ఉన్నందున పట్టణంలోని వినాయక్ చౌక్, దేవిచంద్ చౌక్, గాంధీచౌక్, అంబేద్కర్ చౌక్, నేతాజీ చౌక్, శివాజీ చౌక్ ప్రదేశాల నందు, మార్గంలో ట్రాఫిక్ ఆంక్షలు ఉన్నందున భారీ వాహనాలు, ఫోర్ వీలర్స్ లకు అనుమతి లేదని పట్టణంలోని అంతర్గత రోడ్లను వినియోగించుకొని తమ గమ్య స్థానాలకు చేరుకోవాలని సూచించారు. పట్టణంలో దాదాపు 600 మంది సిబ్బందితో బందోబస్తు ప్రక్రియను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పట్టణంలో 11 క్లస్టర్లు, ఏడు సెక్టర్లు, ఫుడ్ పెట్రోలింగ్ పార్టీ, ఆరుగురు డిఎస్పీలు ఇద్దరు అడిషనల్ ఎస్పీలు పాల్గొంటూ జిల్లా ఎస్పీ పర్యవేక్షణలో బందోబస్తు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రశాంత వాతావరణంలో నిమజ్జనం జరుపుకోవాలని పేర్కొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
ఆదిలాబాద్-నిర్మల్
సోమవారం | సెప్టెంబర్16, 2024 | www.navatelangana.com

పీఆర్టీయూ నూతన కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-నేరడిగొండ



పీఆర్టీయూ మండలశాఖ నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో నూతనంగా మండలశాఖను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కట్కూరి గంగాధర్, ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాస్‌గౌడ్, ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ జిల్లా అధ్యక్షులు బాల్‌చందర్ రాక్రే, ప్రధాన కార్యదర్శి కూడాల రవీందర్‌రెడ్డి, భూమారెడ్డి, వివిధ మండలాల నుంచి వచ్చిన ప్రాథమిక సభ్యులు పాల్గొన్నారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.

భూములు పంచిన ఘనత కమ్యూనిస్టులదే

నవతెలంగాణ-బోథ్

తెలంగాణ సాయుధ పోరాటంతోనే భారతదేశ చరిత్రలో ఒక మరిచిపోలేని ఘట్టమని సీపీఐ బోథ్ నియోజకవర్గ కార్యదర్శి బీ గోవర్ధన్ అన్నారు. మండలకేంద్రంలోని స్థానిక అమరవీరుల స్తూపం వద్ద సీపీఐ ఆధ్వర్యంలో ఆదివారం తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో అమరులైన వారందరికీ నివాళులర్పించడం జరిగిందన్నారు. తెలంగాణ సాయుధ పోరాటం దేశ చరిత్రలో చెదరని చరిత్రగా నిలిచిందన్నారు. 1946లో ప్రారంభమై 1951, అక్టోబర్ 21న ముగిసిందన్నారు. ఐదేండ్లు నిరాటంకంగా సాగిన ఈ పోరాటంలో దాదాపు 4000 మంది మరణించారన్నారు. భారత కమ్యూనిస్ట్ పార్టీలు ఈ పోరాటాన్ని నిర్వహించి, నాటి తెలంగాణ ప్రాంతంలోని ఆయా గ్రామాల్లో వెట్టిచాకిరీ వ్యవస్థను నిర్మూలించడం, దున్నేవాడికి భూమి ఉండాలనే నినాదంతో పోరాడారు. భూస్వాములకు దేశ్‌ముఖ్‌లకు జాగీర్దార్‌లకు దేశ్‌పాండేలకు వ్యతిరేకంగా ఉద్యమించారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు సిరిపురం దాస్, నాయకులు ఒడిసెల భోజన్న, నరేష్, మున్సిఫ్, కార్తీక్, సుమేర్ పాషా పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

- ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



నవతెలంగాణ-ఇంద్రవెల్లి

రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. ఆదివారం మండలంలోని దేవాపూర్, పిప్రి, చీలాటీగూడా, దన్నోర(బి), గౌరపూర్, తేజాపూర్, సాలేగూడా తదితర గ్రామాల్లో విస్తృతంగా పర్యటించారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను గ్రామస్తులతో అడిగి తెలుసుకున్నారు. ముందుగా సంప్రదాయ బద్దంగా డోలు వాయిద్యాల మధ్య ఎమ్మెల్యేకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. రాష్ట్రప్రభుత్వం పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని తెలిపారు. గ్రామాలాభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ పేదల పెన్నిదని, ఇచ్చిన ప్రతి హామీని తప్పకుండా నెరవేరుస్తుందన్నారు. గ్రామాలలో నెలకొన్న సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు తనవంతుగా కృషి చేస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం కోసం అనేక ప్రతిష్టాత్మకమైన పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. సాంకేతిక లోపాలతో రైతు రుణమాఫీ కానీ రైతులు ఆందోళన చెందొద్దని, త్వరలో ప్రతి ఒక్కరికి రుణమాఫీ అయ్యేలా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని యువత అన్ని రంగాల్లో రాణించాలన్నారు. విద్యా వ్యవస్థను బలోపేతం చేయడం కోసం రాష్ట్ర ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎన్నికల హామీలు నెరవేర్చాలి

నవతెలంగాణ-బోథ్

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ కళ్యాణలక్ష్మి పథకంలో రూ.లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఇస్తామని చెప్పి గద్దెనెక్కిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇప్పటివరకు హామీని నేరవేర్చ లేదని బీఆర్ఎస్ బోథ్ పట్టణ యూత్ అధ్యక్షుడు మేడిచెల్మ ప్రవీణ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, వికలాంగులకు రూ.6 వేల పెన్షన్ ఇస్తామని చెప్పి ఇప్పటివరకు ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని అన్నారు. ఇప్పటికైనా ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

విమోచనం కాదు ముమ్మాటికీ విద్రోహమే

నవతెలంగాణ-నిర్మల్

సెప్టెంబర్ 17 విలీనం, విమోచనం కాదని ముమ్మాటికి విద్రోహమేనని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి కే.రాజన్న అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని భగత్‌సింగ్ భవన్ లో సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ పార్టీ జిల్లా కార్యాలయంలో తెలంగాణ సాయుధ పోరాటల సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను నాయకులు విడుదల చేశారు. అనంతరం జిల్లా కార్యదర్శి కే.రాజన్న మాట్లాడుతూ 1946 నుంచి 1951 వరకు సాయుధ సమరంగా సాగిందే తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటమన్నారు. భూస్వామ్య రాచరిక బానిసత్వంపై తిరగబడి భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి నుంచి విముక్తి కోసం సాగిందన్నారు. ఈ పోరాట ఫలితంగా బానిసత్వం నుంచి విముక్తి కలిగి ప్రజలకు 10 లక్షల ఎకరాల భూమిని పంచి పెట్టిందన్నారు. కౌలు రైతులకు హక్కులు కల్పించింది. వీర తెలంగాణ సాయుధ పోరాటంలో 4,000 మంది, గెరిల్లా యోధుల త్యాగాలతో కమ్యూనిస్టు వీరుల రక్తంతో తెలంగాణ నేల పులకించిందన్నారు. తెలంగాణ రైతంగ వీరోచిత పోరాటాన్ని నీరుగార్చడానికి కమ్యూనిస్టు పార్టీని దాని నాయకత్వాన్ని దెబ్బ తీయాలనే ఉద్యేశంతో ఆనాడు నిజాం రాజు నెహ్రూ మధ్య జరిగినటువంటి రాజ ఒప్పందంతో పటేల్ సైన్యాలు సెప్టెంబర్ 17న తెలంగాణకు వచ్చాయన్నారు. ఈ కార్యక్రమంలో కె సాయన్న, కే.కిషన్, ఆనంద్, లక్ష్మణ్, వర్మ, ప్రభాకర్ పాల్గొన్నారు.

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని వక్రీకరిస్తున్న బీజేపీ

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యురాలు టి.జ్యోతి
- సీతారాం ఏచూరి ఆశయ సాధనకు కృషి చేస్తాం



నవతెలంగాణ-నిర్మల్

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వరసత్వాన్ని వక్రీకరించి, ప్రజల మధ్య చిలికలు తెస్తున్న బీజేపీ విధానాలను తిప్పి కొట్టాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యురాలు టి.జ్యోతి అన్నారు. ఆదివారం టీఎన్జీఓ భవనంలో సీపీఐ(ఎం) జిల్లా విస్తృతస్థాయి సమావేశం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దుర్గం నూతన్ కుమార్ అధ్యక్షతన జరిగింది. ముందుగా సీపీఐ(ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లలర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. తెలంగాణ సాయుధ పోరాటంలో భూమికోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో నైజాం రజాకార్లకు వ్యతిరేకంగా కమ్యూనిస్టులు పోరాడినారని అన్నారు. భూమి, భుక్తి, విముక్తి కోసం నిజాం రజాకార్లకు వ్యతిరేకంగా కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో ఎర్ర జెండా చేతబట్టి ప్రజలు పోరాడినారని అన్నారు. పాలకుర్తి గ్రామంలో చుట్టుపక్కల ప్రజలను చైతన్యపరిచి నైజాం అరాచకాలను, తిప్పుకొట్టడానికి ధైర్యంతో ముందుకెళ్లిన వీరనారి చిట్యాల ఐలమ్మ ధీరత్వము నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటానికి కమ్యూనిస్టులే నిజమైన వారసులన్నారు. మతోన్మాద బీజేపీ ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన పోరాటాన్ని హిందూ ముస్లిం పంచాయతీలాగా మారుస్తుందన్నారు. చరిత్రను వక్రీకరిస్తే ప్రజలు క్షమించరని అన్నారు. కేంద్రంలో అధికారంలోకి మూడోసారి అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజలపై భారాలు వేయడానికి ప్రయత్నం చేస్తుందన్నారు. ప్రభుత్వరంగ సంస్థలను అమ్మివేయాలని మోడీ చేస్తున్న కుట్రలను తిప్పి కొట్టాలని అన్నారు. సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం.అడివయ్య మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎలాంటి షరతులు లేకుండా రైతులకు రుణ మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. రైతుబంధు వేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని అన్నారు. ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలు ఎందుకు అమలు చేయడం లేదన్నారు. ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, బీసీ డిక్లరేషన్స్ అమలు గురించి, ఎందుకు మాట్లాడటం లేదన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుంటే ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఆసరా పెన్షన్స్ పెంచుతాని హామీ ఇచ్చి 10నెలలు అయినా పెంచడం లేదన్నారు. రాష్ట్రంలో మైనారిటీలపై దాడులు జరుగుతున్న వాటిని అరికట్టడంలో ప్రభుత్వం విఫలం చెందిందని అన్నారు. దళిత, గిరిజన మహిళలపై లైంగికదాడులు, వేధింపులు పెరుగుతున్నాయని అన్నారు. గల్ఫ్ బాధితులను ఆదుకోవాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపైన ఉందని అన్నారు. అక్టోబర్ 28, 29 తేదీల్లో నిర్మల్ పట్టణంలో సీపీఐ(ఎం) జిల్లా 3వ మహాసభలు నిర్వహిస్తున్నామని తెలిపారు. మహాసభ నిర్వహణ కోసం ప్రజలు, వ్యాపారస్థులు, పట్టణ ప్రముఖులు సహాయ సహకారాలు అందించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గౌతమ్ కృష్ణ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దుర్గం నూతన్ కుమార్, బొమ్మెన సురేష్, బి.సుజాత, జిల్లా కమిటీ సభ్యులు తొడసం శంభు, జిల్లా నాయకులు ఫసివుద్దీన్, ప్రసాద, లలిత, రాజమణి, శైలజ, నాయకులు పాల్గొన్నారు.

మోక్షగుండం విశ్వేశ్వరయ్య సేవలు చిరస్మరణీయం

నవతెలంగాణ-నిర్మల్

భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య సేవలు చిరస్మరణీయమని మున్సిపల్ చైర్మెన్ గండ్రత్ ఈశ్వర్ అన్నారు. విశ్వేశ్వరయ్య జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని చైన్‌గేట్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన ఆయన విగ్రహాన్ని మున్సిపల్ చైర్మెన్ మరికొందరు ఇంజనీర్లతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, ఇంజనీర్స్ డే శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో అద్భుతాలు, మరెన్నో ఆవిష్కరణలతో ప్రపంచాన్ని ముందుకు తీసుకెళ్లిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. మోక్షగుండం విశ్వేశ్వరయ్య ఇంజినీరింగ్ విభాగంలో అపారమైన సేవాలందించారని వారి జయంతిని ఇంజనీర్స్ డేగా జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. తాగు, సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణంతో భారతదేశాన్ని సస్యశ్యామలం చేయడమే లక్ష్యంగా దేశాభివృద్ధి, మానవ కళ్యాణమే పరమావధిగా తన ఇంజనీరింగ్ ప్రతిభతో ఆధునిక భారత నిర్మాణానికి పునాది వేసిన మహానుబావుడన్నారు. ఈ కార్యక్రమంలో ఈఈ శంకరయ్య, అశోక్ కుమార్, రామారావు, శైలెందేర్, డీఈ జాదవ్ సంతోష్, తుకారాం, రాజేందర్, భీంసింగ్ పాల్గొన్నారు.

అనుమానస్పదంగా వ్యక్తి మృతి

నవతెలంగాణ-జైపూర్

మండలంలోని శెట్‌పల్లి గ్రామానికి చెందిన గోలడ మల్లేష్ (38) ఆదివారం అనుమానస్పదంగా మృతి చెందారు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. మల్లేష్ కూలీ పని చేసుకుంటు జీవనం సాగించే వాడు. ఇతనికి భార్య సుమలత ఉన్నారు. అయితే ఆదివారం గ్రామంలోని వాటర్ ట్యాంక్ వద్ద మల్లేష్ మృతదేహాన్ని గ్రామస్తులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలాన్ని సందర్శించిన ఎస్సై శ్రీధర్ వివరాలను సేకరించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వినాయక వెళ్లిరావయ్యా

- బైంసాలో ఘనంగా గణేష్ నిమజ్జనోత్సవం
- భారీ పోలీసు బందోబస్తు

నవతెలంగాణ-నిర్మల్

పట్టణంలో ఆదివారం గణేష్ నిమజ్జనం వేడుకలు ఘనంగా జరిగాయి. ఉదయం 11 గంటలకు ప్రారంభమైన ఉత్సవాలు తెల్లవారుజామున వరకు కొనసాగాయి. బైంసాలోని మున్నూరుకాపు సంఘ భవనంలో గణేష్ నిమజ్జనోత్సవాన్ని ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్, ఎస్పీ జానకి షర్మిల, ఏఎస్పీ అవినాష్ కుమార్‌లు ప్రారంభించారు. అనంతరం గడ్డెన్న వాగు ప్రాజెక్టులో గణనాథులను నిమజ్జనం చేశారు. ఉదయం వేళ ప్రారంభమైన శోభయాత్ర రాత్రి వరకు కొనసాగింది. ఏపీ నగర్, తదితర కాలనిల నుంచి భైంసా బస్టాండ్ మీదుగా శోభ యాత్ర వెళ్లగా, గణేష్‌నగర్, పురాణబజార్ గణనాథులు పంజేషాచౌక్ మీదుగా, కిసాన్‌గల్లి నుంచి ప్రాజెక్టు వరకు శోభయాత్ర కొనసాగింది. శోభయాత్ర యువకుల నృత్యాలు ప్రత్యేక ఆకర్షనగా నిలిచాయి. ఉదయం వేళచిన్నారులు, మహిళలు శోభ యాత్రలో చేపట్టిన ప్రదర్శన ఉత్సాహభరితంగా కొనసాగింది. ఎస్పీ జానకి షర్మిల ఆధ్వర్యంలో ఏఎస్పీ అవినాష్ కుమార్, భారీ పోలీసు బందోబస్తు చేపట్టారు. బందోబస్తులో వందమంది పోలీసు అధికారులతో పాటు 600 మంది సిబ్బంది పాల్గొన్నారు. సమస్యాత్మక ప్రాంతాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు అడుగడుగున తనిఖీలు చేపట్టారు. ఆర్డీఓ కోమల్‌రెడ్డి, ఆధ్వర్యంలో వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు. పురపాలక సంఘ ఆధ్వర్యంలో నిమజ్జనం ఉత్సవానికి అన్ని ఏర్పాట్లు చేశారు. హిందు ఉత్సవ సమితి అధ్యక్షులు పెండపు కాశీనాథ్‌తో పాటు సభ్యులంతా కలిసి నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా శోభ యాత్ర ప్రాంత మంతా తిరిగారు. వివిధ కమిటీల ఆధ్వర్యంలో భక్తులకు ప్రసాద వితరణ చేశారు. ఎమ్మెల్యే పవార్ రామారావుతో పాటు పలువురు నాయకులు స్టెప్పు లేసి శోభయాత్రలో ఆనందాన్ని నింపారు. హిందు వాహిని ఆధ్వర్యంలో గణేష్ మండలి కమిటీలకు సన్మాన కార్యక్రమాన్ని చేపట్టారు.

ఇథనాల్ ఉద్యమంలో మహిళాలు



నవతెలంగాణ-నిర్మల్

ఇథనాల్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా మండల కేంద్రంలో చేపట్టిన రిలే నిరాహారదీక్షలు 55వ రోజుకు, గుండంపల్లిలో చేపట్టిన రిలే నిరాహారదీక్షలు 11వ రోజుకు చేరుకున్నాయి. రెండు గ్రామాల్లోని మహిళలు, బాలికలు ఆదివారం పెద్ద సంఖ్యలో రిలే నిరాహారదీక్షల్లో పాల్గొన్నారు. మహిళలు ఇథనాల్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా దీక్ష స్థలంలో నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఇథనాల్ వ్యతిరేక పోరాట కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఇథనాల్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా గుండంపల్లి, దిలావర్‌పూర్ గ్రామాల్లో చేస్తున్న పోరాటం తీవ్ర ప్రభావం చూపుతోందని తెలిపారు. మనుషులు, వన్య ప్రాణుల ఆరోగ్యానికి హాని కలిగించే ఫ్యాక్టరీని రద్దుచేసి ఈ ప్రాంతం నుంచి తరలించాలని కోరారు. లేదంటే పోరాటాన్ని ఇంకా ఉధృతం చేస్తామని తెలిపారు. ఇకనైనా ప్రభుత్వం ఫ్యాక్టరీ రద్దుపై దృష్టి సారించారని కోరారు.

హిందీ భాషాభివృద్ధికి కృషి చేసిన శివరాం



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

హిందీ భాషాభివృద్ధికి పట్టణానికి చెందిన గుజరాతి శివరాం విశేషంగా కృషి చేశారని, వైద్యారోగ్యశాఖ డీటీసీ నరేందర్ రాథోడ్ తెలిపారు. హింది భాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని శివరాం సంస్మరణ సభను ఆదివారం పట్టణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా హిందీ భాషా అభివృద్ధికి కృషి చేస్తున్న ఉపాధ్యాయులు, ప్రముఖులను సత్కరించారు. దీనికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై శివరాం చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా నరేందర్ రాథోడ్ మాట్లాడుతూ ఎంతో మంది హిందీ ఉపాధ్యాయులను తయారు చేసిన మహానీయుడని కొనియాడారు. ఉమ్మడి ఏపీ రాష్ట్రంలో అప్పటి రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా హిందీ ప్రతీష్టక్ ప్రచారక్ అవార్డును అందుకున్నారని తెలిపారు. హిందీ భాషాను మరింత బలోపేతం చేసేలా ఆయన సేవలను విస్తరింపజేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ సోమయ్య, మాలీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సుకుమర్ పెట్కులే, ఖత్రి సమాజ్ అధ్యక్షుడు అధిత్య ఖండేష్కర్, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు రాజేశ్వర్, సనాతన హిందూ ఉత్సవ సమితి అధ్యక్షుడు ప్రమోద్ కుమార్ ఖత్రి, గౌరవాధ్యక్షుడు బండారి వామన్, గుజరాతి శివరాం పాల్గొన్నారు.

క్రికెటర్ చిన్ని కుటుంబానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఆదిలాబాద్ పట్టణంలోని శాంతినగర్ కాలనీకి చెందిన క్రికెటర్ బచ్చుల శ్రీహరి (చిన్ని) ఇటీవల గుండె పోటుతో మరణించాడు. శనివారం మాదిగ జాగృతి సంఘం ఆధ్వర్యంలో జిల్లా నాయకులు మృతుని కుటుంబానికి రూ.15వేలు ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాదిగ జాగృతి సంఘం జిల్లా అధ్యక్షులు నాతరి రమేష్ మహారాజ్ మాట్లాడుతూ అతి చిన్న వయసులో గుండెపోటుతో చిన్ని మరణం బాధకరమని, ఆయన లేనిది తీరని లోటు అని అన్నారు. చిన్నికి ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నారని, భవిష్యత్తులో వారి పిల్లల చదువుకు అండగా ఉంటామని, వారి కుటుంబ సభ్యులు మనో ధైర్యంగా ఉండాలని కోరారు. ఇలాంటి సాయ సహకారాలు కావాలన్నా ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాదిగ జాగృతి సంఘం జిల్లా కోకన్వీనర్లు ఎల్మాల నగేష్, డాక్టర్ బొమ్మన రవికాంత్, బొర్రా నగేష్, రాచర్ల నారాయణ, అగ్గిమల్ల గణేష్, వివిధ మండలాల బాధ్యులు మర్రి భూమన్న, బడుగు రాజేశ్వర్, సర్కిల్ నరేష్, అన్నెల లక్ష్మణ్, నల్లగంటి రవికుమార్ ఉన్నారు.

ప్రశాంత వాతావరణంలో నిమజ్జనానికి చర్యలు


నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

గణేష్ నిమజ్జనోత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరిగేలా పోలీసుశాఖ తరుపున అన్ని చర్యలు తీసుకుంటున్నామని, మల్టీ జోన్ ఐజీ చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. జిల్లాల పర్యటనలో భాగంగా శనివారం జిల్లాకు వచ్చారు. ఈ సందర్భంగా పట్టణంలోని ద్వారకనగర్‌లోని గణేష్ మండపం వద్ద రాత్రి ఎస్పీ గౌస్ ఆలం, హిందూ సమాజ్ ఉత్సవ సమితి సభ్యులతో కలిసి వినాయకుడికి పూజలు చేశారు. అనంతరం ఐజీతో పాటు ఎస్పీని సత్కరించారు. ఈ సందర్భంగా ఐజీ మాట్లాడుతూ ఈనెల 7 నుంచి ప్రారంభమైన గణేష్ ఉత్సవాలు 17న ముగుస్తాయని తెలిపారు. ఈ నేపథ్యంలో నిమజ్జనోత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు, ప్రమాదాలు, అసౌకర్యాలు కలగకుండా పూర్తి చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇప్పటికే కలెక్టర్, ఎస్పీ ఏర్పాట్లపై నిర్వాహకులతో సమావేశాలు నిర్వహించి సూచనలు చేశారన్నారను. మండపాల నుంచి నిమజ్జనం స్థానం వరకు పోలీసు బందోబస్తును పెట్టామన్నారు. ప్రశాంత వాతావరణంలో పండుగ జరిగేలా అన్ని జిల్లాలను పర్యటిస్తూ, ఆదిలాబాద్‌కు రావడం జరిగిందని, బందోబస్తుపై పోలీసులకు సూచనలు చేస్తు రివ్యూ నిర్వహించామని పేర్కొన్నారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ సురేందర్‌రావ్, డీఎస్పీ జీవన్‌రెడ్డి, సీఐ సునీల్, హిందూ సమాజ్ ఉత్సవ సమితి అధ్యక్షుడు బొంపెల్లి హన్మండ్లు, సభ్యులు లెనిన్ పాల్గొన్నారు.

కుభీర్ : మండలంలోని పార్డి(బి)తో పాటు జాంబ్లి, రాజురా, సోనారి, చోండి, పల్సి, గోడపూర్, గ్రామాలతో పాటు ఆయా గ్రామంలో గ్రామంలో ఆదివారం గణనాథులు నిమజ్జన వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా అలంకరించినా వాహనాలను తయారు చేసి, వివిధ రంగులతో విద్యుత్ దీపాలతో అలంకరణతో వాహనాలను ముస్తాబు చేశారు. అనంతరం కర్ర గణేష్ విగ్రహం వద్ద ప్రత్యేకంగా తయారు చేసిన, వినాయకుడి విగ్రహాన్ని రథంలో ప్రతిష్ఠించి, గ్రామంలోని ప్రధాన వీధుల గుండా శోభయాత్ర ఘనంగా నిర్వహించారు. దీంతో గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా పోలీస్ బందోబస్తు చేపట్టారు. గణేష్ విగ్రహాల శోభయాత్ర మార్గాలను పరిశీలించారు. కర్ర వినాయకుడి వద్ద 9 రోజులు పూజలు చేసిన లడ్డు, కండువా, కాఫీ పెన్ను, పాలక బలపం వంటి తదితర వస్తువులను వేలం పాట వేశారు. ఈ వేలం పాటలో పార్డి(బి) గ్రామానికి చెందిన హతగలే లక్ష్మీకాంత్ దక్కించుకున్నారు. ఆయనకు సర్వజనిక్ కర్ర గణేష్ మండలి నిర్వహకులు శాలువాతో సన్మానించారు.



ఆదిలాబాద్‌టౌన్



ఖానాపూర్

ఖానాపూర్ : ఖానాపూర్ పట్టణంలో శనివారం ప్రారంభమైన వినాయక శోభాయాత్ర ఆదివారం ఉదయం వరకు పూర్తయింది. ఖానాపూర్ పట్టణంలోని ఆయా కాలనీల్లో ప్రధాన వీధుల గుండా శోభాయాత్ర నిర్వహించి, ఆదివారం ఉదయం శ్రీరామ్‌నగర్ కాలనీలో గల ఉత్తరవాహిని గోదావరిలో నదిలో గణేష్‌లను నిమజ్జనం చేశారు.

వినాయకుల నిమజ్జనానికి క్రేన్ ఏర్పాటు...

ఖానాపూర్ పట్టణంలో జరగబోయే వినాయక నిమజ్జన కార్యక్రమానికి మున్సిపల్ ఆధ్వర్యంలో క్రేన్‌ను ఏర్పాటు చేసినట్టు మున్సిపల్ చైర్మెన్ రాజురా సత్యం పాలకవర్గం సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 17న జరగబోయే వినాయక నిమజ్జనానికి గణేష్ మండపాల సభ్యులకు క్రేన్ సహాయం అవసరం ఉంటే తమకు తెలియజేయాలని అన్నారు. ఎవరైనా వినాయక మండపాల సభ్యులు క్రేన్ సహాయం కావాలనుకుంటే ఈ నెంబర్లకు 8500152896, 8019693154 ఫోన్ చేయాలన్నారు.

లోకేశ్వరం : మండలంలోని ఆయా గ్రామాల్లో గణేష్ నిమజ్జన శోభాయాత్ర ప్రశాంతంగా జరిగింది. తొమ్మిది రోజులు పూజలు అందుకున్న వినాయకుడిని పలు కాలనీలలో ప్రతిష్ఠించిన గణేష్ మండపాల నిర్వాహకులు ఆదివారం వీడ్కోలు పలికారు. పార్వతి తనయుడిని వాహనాల్లో ప్రతిష్ఠించి, గ్రామాల్లోని ప్రధాన వీధుల గుండా డీజె, బ్యాండ్, బాజా భజంత్రీలు చప్పుళ్ల మధ్య యువకులు, మహిళలు నృత్యాలు చేస్తూ ఊరేగింపు జరిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండ పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

ఉట్నూర్ : మండలంలోని పాత ఉట్నూర్ లఖిసా బంజారావాడలో ఐటీడీఏ పీఓ ఖుష్బు గుప్తా ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా పీఓ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం గిరిజనులకు సహకారం అందిస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గణేష్ మండలి సభ్యులు లంబాడి సోదరిమణులు వాళ్ల సంస్కృతి సాంప్రదాయాల్లో భాగంగా పీఓకు పుష్పగుచ్ఛాన్ని అందించి ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో రాథోడ్ భీంరావు నాయక్, పవార్ కృష్ణ కారోబారి, రాథోడ్ రవి, రాథోడ్ ఉత్తమ్, ఆడే ధన్‌లాల్ సలహాదారుడు, జాదవ్ అమత్ లాల్ సలహాదారుడు, జాదవ్ రాజ్ కుమార్, పవార్ దన్సింగ్ పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక ప్రశ్నవాలిలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు

నవతెలంగాణ-బోథ్

మండలంలోని సొనాల గ్రామంలోని రామాలయంలో ఆదివారం హిందూ ధర్మజాగరణ మండలి ఆధ్వర్యంలో వినాయక నవరాత్రులను పురస్కరించుకొని ఆధ్యాత్మిక ప్రశ్నావళిలో ఉత్తమ మార్కులను పొందిన విద్యార్థులకు బహుమతులను వారి చేతులమీదుగా టిఫిన్, ప్లేట్‌లు, గిన్నెలు అందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాడపు మధుసూధన్, నాయకులు బంటి, దత్తు, శ్రీధర్, రాజ్‌కుమార్, సురేందర్ పాల్గొన్నారు.



3
నవతెలంగాణ
కుమురంభీం ఆసిఫాబాద్
సోమవారం | సెప్టెంబర్16, 2024 | www.navatelangana.com

బదిలీపై వెళ్లిన వ్యవసాయ అధికారికి సన్మానం

నవతెలంగాణ-పెంచికల్‌పేట్



ఉమ్మడి బెజ్జూర్, పెంచికల్ పేట్ మండలాల్లో 10 సంవత్సరాలకు పైగా వ్యవసాయ అధికారిగా సేవలందించి బదిలీపై వెళ్లిన మండల వ్యవసాయ అధికారి రాజుల నాయుడుతో పాటు కమ్మర్‌గాం, పెంచికల్‌పేట్ వ్యవసాయ విస్తరణ అధికారులు శ్రీవిద్య, లావణ్యలను ఎలుకపెల్లి రైతువేదికలో ఆదివారం సన్మానించారు. ఈ సందర్భంగా వారు రైతులకు అందుబాటులో ఉంటూ చేసిన సేవలను కొనియాడారు. రైతుల అభివృద్ధికి పలు వ్యవసాయ పద్ధతులను వివరించి రైతులు అధునాతన వ్యవసాయం చేయడానికి ఆయన కృషి చేశారన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జిఏఓ రామకృష్ణ, మాజీ సర్పంచ్లు సంజీవ్, శ్రీనివాస్, సుధాకర్, రాజన్న, నాయకులు తిరుపతి, రాజన్న, కృష్ణ, సాజిత్, చలం పాల్గొన్నారు.

కొనసాగుతున్న అన్నదానాలు

నవతెలంగాణ-ఆసిఫాబాద్



వినాయక నవరాత్రి ఉత్సవాలు చివరి దశకు చేరుకున్న సందర్భంలో ఆదివారం వినాయక మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలు జోరుగా కొనసాగాయి. జిల్లా కేంద్రంలోని బ్రాహ్మణవాడలో గల గణేషుని ఆలయం వద్ద, పొట్టి శ్రీరాములు చౌక్ వద్ద, కోదండ రామాలయంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు రూప్నర్ రమేష్ దాతగా వ్యవహరించగా ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. రాజంపేటలోని సాయినివాడలోని శివ సాయి గణేష్ మండలి వద్ద, కంచుకోటలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. వీటితో పాటు పలు గణపతుల వద్ద ప్రత్యేక కుంకుమ పూజలు నిర్వహించారు. ఆదివారం కావడంతో అన్నదాన కార్యక్రమాల వద్ద భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

దాతృత్వం చాటుకున్న మాజీ సర్పంచ్ భర్త

- మతిస్థిమితం లేని వ్యక్తికి సపర్యలు



నవతెలంగాణ-కెరమెరి

మతిస్థిమితం లేని వ్యక్తిని ఖైరి మాజీ సర్పంచ్ లెన్గూరే విజయ లక్ష్మి భర్త బాలాజీ చేరదీసి సపర్యలు చేసి మానవత్వం చాటుకున్నాడు. బాలాజీ పని నిమిత్తం ఖైరి నుండి ఇంద్రనగర్ నుంచి పని పూర్తి చేసుకుని తిరిగి వస్తున్న క్రమంలో ఇంద్రనగర్ సమీపంలో మతి స్థితిమితం సరిగ్గా లేని వ్యక్తి ఓ పంట పోలం నుండి బయటికి రావడాన్ని గమనించారు. చిరిగిన బట్టలు, అర్థ నగ్నంగా, పెరిగిన జుట్టుతో తిరుగుతున్న ఆ వ్యక్తిని పక్కనే ఉన్న ఒర్రెలో స్నానం చేయించి మండల కేంద్రంలో అతడికి జుట్టు, గోళ్లు కత్తిరించి, స్నానం చేయించి బట్టలు తొడిగించారు. ఆ తర్వాత ఓ హోటల్ లో భోజనం పెట్టారు. అతడి వివరాలు తెలుసుకునే ప్రయత్నం చేయగా మతిస్థిమితం లేని వ్యక్తి తన పేరు బల్లుగా చెప్పాడు. మధ్యప్రదేశ్ బిలాస్‌పూర్‌లోని చాపిడి గ్రామమని తన వివరాలు తెలిపినట్టు బాలాజీ తెలిపారు.

వినాయకుల వద్ద కొత్త సంస్కృతి

- లక్కీడ్రాలతో ఆకట్టుకుంటున్న నిర్వాహకులు
- చందాల స్థానంలో లక్కీడ్రాల నిర్వహణ



నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లావ్యాప్తంగా వారం రోజుల నుండి ఎక్కడికక్కడ వినాయకుల సందడి కొనసాగుతున్న నేపథ్యంలో వినాయక మండపాల వద్ద లక్కీ డ్రాలు నిర్వహిస్తూ నిర్వాహకులు వినూత్న సంస్కృతికి శ్రీకారం చుట్టారు.

వినాయకుల వద్ద కొత్త సంస్కృతి

రానురాను పెరుగుతున్న నిర్వహణ ఖర్చుల నేపథ్యంలో వినాయకుల వద్ద కొత్త సంస్కృతి కనబడుతోంది. డెకొరేషన్‌లతో పాటు ఒకరితో ఒకరు పోటీ పడుతూ ఒక్కొక్క రకమైన వస్తువులతో ఒక్కోచోట వినాయకులను ఏర్పాటు చేస్తు వినూత్నంగా కొత్తదనం ఉట్టిపడేలా పడేలా నిర్వహణ చేస్తున్నారు. ప్రతిరోజు వినాయకుల వద్ద ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు.

లక్కీడ్రాలతో ఆకట్టుకుంటున్న నిర్వాకులు

వినాయక మండపాల నిర్వాహకులు లక్కీ డ్రాలతో భక్తులను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. జిల్లా కేంద్రంలోని సంఘ సేవ యువజన సంఘం ఆధ్వర్యంలో బెలోనో కారు లక్కీ డ్రాగా పెట్టగా అనేక చోట్ల అనేక చోట్ల ద్విచక్ర వాహనాలు, బంగారం, రిఫ్రిజిరేటర్లు లక్కీ డ్రాలుగా పెట్టారు.

చందాల స్థానంలో లక్కీడ్రాలు

గతంలో వినాయక విగ్రహ ఏర్పాటు కోసం కొంత మంది కలిసి చందాలు జమ చేసి మండపం ఏర్పాటు చేసేవారు. ప్రస్తుతం ఆ పరిస్థితి లేకపోవడంతో ప్రజల నుండి చందాలు జమ చేయకుండా నిర్వాహకులు లక్కీ డ్రా పెట్టి డ్రా కంటే అధికంగా వచ్చిన మొత్తాన్ని నిర్వహణ ఖర్చులుగా వాడుతున్నారు. స్వచ్ఛందంగా ఎవరైనా వినాయకునికి చందా ఇస్తే మాత్రమే తీసుకుంటున్నారు.

నేడు కొన్ని చోట్ల నిమజ్జనాలు

వారం రోజులుగా భక్తుల పూజలు అందుకుంటున్న వినాయకుడికి నేడు నిమజ్జోత్సవాలు నిర్వహించానున్నారు. జిల్లా కేంద్రంలోని పలు వినాయకులతో పాటు కాగజ్‌నగర్ పట్టణంలోని వినాయకులు పలు మండలాల్లోని వినాయకుడు నేడు నిమజ్జనం చేయనున్నారు. పోలీసులు ఇతర శాఖల అధికారులు ఇప్పటికే ఏర్పాట్లు పూర్తి చేశారు.

ప్రజల భాగస్వామ్యం కోసమే

రాపర్తి కార్తిక్, సంఘసేవ యువజన సంఘం నిర్వాకుడు

పెరుగుతున్న నిర్వహణ ఖర్చులు భరించడంతో పాటు ప్రజలను వినాయక వేడుకల్లో భాగస్వాములు చేయడానికి లక్కీ డ్రాలు నిర్వహిస్తున్నాం. చందాలు అడిగే సంస్కృతి స్వస్తి పలకడంతో పాటు ప్రతి ఒక్కరిని భాగస్వామ్యం చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం.

వినాయకుడికి ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-పెంచికల్‌పేట్

మండల కేంద్రంలోని సంజీవనగర్ కోదండ రామాలయంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద వినాయకుడికి 35 రకాల ప్రత్యేక ప్రసాదాలు నైవేద్యంగా సమర్పించి మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వినాయక మండపం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో గణేష్ మండపం కమిటీ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

వ్యానును పట్టుకున్న హిందూ వాహిని కమిటీ

నవతెలంగాణ-రెబ్బెన

పశువులను అక్రమంగా తరలిస్తున్న వ్యానును హిందూ వాహిని కమిటీ సభ్యులు పట్టుకున్నారు. మండలంలో దేవుళ్ళగూడా సమీపంలో అక్రమంగా మహారాష్ట్ర నుండి 40 ఆవులను రవాణ చేస్తున్నారని సమాచారం మేరకు వ్యానును పట్టుకొని అందులో ఉన్న 40 పశువులను గుర్తించారు. గోవధకు తరలించి సొమ్ము కాదేస్తున్నారని తెలిపారు. పశువులను కాగజ్‌నగర్‌లోని గోశాలకు తరలించారు. గో సంరక్షణ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఎక్కడిక్కడ వాహనాలను ఇలానే ఆపి తనిఖీ చేసి పశువులను గోశాలకు తరలిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో హిందూ వాహిని కమిటీ సభ్యులున్నారు.

ఎస్పీఎం ఎన్నికలపై సర్వత్రా ఆసక్తి

- వార్షిక నివేదికలు సమర్పించిన కార్మికసంఘాలు
- మిల్లులో ప్రారంభమైన ఎన్నికల వేడి

నవతెలంగాణ-కాగజ్‌నగర్

సిర్పూరు పేపర్ మిల్లులో గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల వేడి ప్రారంభమైంది. మిల్లులో 11 ఏళ్ల తర్వాత గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల ప్రక్రియ ప్రారంభం అవుతుండడంతో మిల్లు లోపల ఎన్నికల వాతావరణం ఏర్పడుతోంది. ఇద్దరు, ముగ్గురు కార్మికులు కలిస్తే ఎన్నికల గురించే చర్చ ప్రారంభం అవుతోంది. సిర్పూరు పేపర్ మిల్లులో చివరి సారిగా 2013, డిసెంబర్ 11న ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నిక కాలపరిమితి 2015తో ముగిసింది. కాని దీనికి ముందే 2014లోనే మిల్లు మూతపడగా అప్పటి నుండి గుర్తింపు సంఘం ఎన్నికల ఊసే లేకుండా పోయింది. 2018, ఆగష్టులో మిల్లు పునఃప్రారంభమైనా కొత్త యాజమాన్యం గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల నిర్వహణకు అంత సుముఖత చూపలేదు. కార్మికశాఖ కూడా పెద్దగా పట్టించుకోలేదు. ప్రస్తుతం రాజకీయపార్టీలు, కార్మికసంఘాల నుండి ఒత్తిళ్లు రావడంతో కార్మికశాఖ ఎన్నికల నిర్వహణకు ముందడుగు వేసింది. మొదటి ప్రక్రియలో భాగంగా గత నెల మిల్లులోని 15 సంఘాలకు తమ తమ సంఘాల వార్షిక నివేదికలను సమర్పించాలని లేఖలు పంపించిన విషయం తెల్సిందే. మిల్లులోని 15 కార్మికసంఘాలు ఈ నెల మూడో తేదీలోగా తమ తమ వార్షిక నివేదికలు సమర్పించాలని ఆదేశించగా, సుమారు 12 సంఘాలు తమ వార్షిక నివేదికలను గడువు తేదీలోగా సమర్పించారు. ఆ నివేదికల పరిశీలన అనంతరం అర్హత సాధించిన కార్మికసంఘాల వివరాలను కార్మికశాఖ వెల్లడించాల్సి ఉంది. దీని తర్వాత కార్మికశాఖ అర్హత సాధించిన అన్ని సంఘాలతో సమావేశం ఏర్పాటు చేసి ఎన్నికల తేదీని ప్రకటించే అవకాశం ఉంటుంది.



కాగజ్‌నగర్‌లోని సిర్పూరు పేపర్ మిల్లు

కార్మికసంఘాల మధ్య పోటాపోటీ

కాగా మిల్లులో 15 కార్మికసంఘాలు ఉండగా, ఇందులో నివేదికలు సమర్పించిన సంఘాలు 12 వరకు ఉన్నాయి. 11 ఏళ్ల తర్వాత ఎన్నికలు జరుగుతుండడంతో కార్మికసంఘాలన్నీ పోటీకి సిద్ధమంటున్నాయి. 2013లో ఎన్నికలు జరిగిన సమయంలో 1100కు పైగా ఓటర్లు ఉండగా, ప్రస్తుతం కేవలం 435 మంది మాత్రమే ఓటర్లున్నారు. తక్కువ సంఖ్యలో ఓటర్లు ఉండడంతో గెలుపొటముల తేడా తక్కువ సంఖ్యలో ఉండే అవకాశం ఉండడంతో మెజార్టీ సంఘాలు పోటీకి సుముఖత చూపుతున్నాయి. ప్రస్తుతం ఉన్న సంఘాలలో కేవలం సీఐటీయూ, బీఎంఎస్, ఐఎన్‌టీయూసీలు మాత్రమే రాష్ట్ర సంఘాలకు అనుబంధంగా ఉండగా, మిగిలిన సంఘాలన్నీ స్వతంత్ర్య సంఘాలుగా కొనసాగుతున్నాయి. ఇప్పటికే సీఐటీయూ తమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చుక్కా రాములును ఇక్కడ పోటీకి సిద్ధం చేస్తుండగా, బీఎంఎస్ తమ సంఘం రాష్ట్ర నాయకులను పోటీకి సిద్ధం చేస్తున్నాయి. ఐఎన్‌టీయూసీ నుండి ఇంకా బరిలో నిలిచేది ఎవరో స్పష్టత లేదు. మిగిలిన స్వతంత్ర్య సంఘాలలో ఒక సంఘం నుండి బీజేపీ ఎమ్మెల్యే రఘునందన్‌రావును అధ్యక్షునిగా పోటీలో ఉంచే అవకాశముంది. ఇప్పటికే ఆ యూనియన్ నాయకులు తమ నాయకుడు రఘునందన్‌రావు అని ప్రకటించారు. బీఆర్‌ఎస్ నుండి కూడా ఒక యూనియన్ బరిలో ఉంటుందని ఆ యూనియన్ నాయకులు ప్రకటించారు. దీనిని బట్టి చూస్తే రాబోయే గుర్తింపు కార్మికసంఘం ఎన్నికలు సాధారణ ఎన్నికలను తలపించే అవకాశముంటుందనడంలో సందేహం లేదు.

ఏచూరి మృతి వామపక్ష ఉద్యమాలకు తీరనిలోటు



నవతెలంగాణ-ఆసిఫాబాద్

సీతారాం ఏచూరి మృతి వామపక్ష ఉద్యమాలకు తీరని లోటని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి చాపిలె సాయి కృష్ణ , డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గొడిసెల కార్తీక్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎస్టీ పోస్ట్ మెట్రిక్ బాలుర హాస్టల్‌లో ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన సీతారాం ఏచూరి సంతాప సభకు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించినంతరం మాట్లాడుతూ ఏచూరి మరణం యావత్ భారతదేశానికి తీరనిలోటని, ఒక కమ్యూనిస్టు విప్లవకారున్ని దేశం కోల్పోయిందన్నారు. ఎస్ఎఫ్ఐలో కొనసాగి తన ప్రస్థానాన్ని ప్రారంభించి, ఇప్పటి వరకు విద్యార్థి యువజన ప్రజల పక్షాన, కార్మిక, కర్షక, రైతాంగాల పక్షాన ఉంటూ ప్రజా సమస్యలపై గలమెత్తారన్నారు. విద్యార్థి హక్కులపై పోరాడుతూనే నాటి ప్రధాని ఇందిరా గాంధీ ముందు ధైర్యంగా నిలబడి కొట్లాడారన్నారు. విద్యార్థి సంఘంలో పనిచేస్తు అనేక ఉద్యమాలు పోరాటాలు గురించి అధ్యయనం చేస్తూనే ప్రపంచ దేశాలలో కమ్యూనిస్టు కార్మిక ఉద్యమాలకు అండగా నిలిచారన్నారు. అలాంటి నేత దేశానికి దొరకడం చాలా అరుదని అన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు వసాకే సాయికుమార్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గెడం టీకానంద్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు నితీన్, డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆత్మకూరి సతీష్, వడ్లూరి శ్రీకాంత్, డివైఎఫ్ఐ జిల్లా నాయకురాలు భారతి, మంజుల, డివైఎఫ్ఐ కళాశాల అధ్యక్షులు అరవింద, నాయకులు కార్తీక్ పాల్గొన్నారు.

పురుషోత్తంరావు ఆశయ సాధనకు కృషి

- ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్‌బాబు

నవతెలంగాణ-కాగజ్‌నగర్

దివంగత మాజీ ఎమ్మెల్యే పాల్వాయి పురుషోత్తంరావు ఆశయ సాధనకు కృషి చేస్తానని సిర్పూరు ఎమ్మెల్యే డాక్టర్ హరీష్‌బాబు అన్నారు. పురుషోత్తంరావు 25వ వర్ధంతిని పురస్కరించుకొని పట్టణంలోని పటేల్ గార్డెన్‌లో మెగా హెల్త్ క్యాంప్‌ను ఆదివారం నిర్వహించారు. ఈ క్యాంప్‌ను జ్యోతి ప్రజ్వలన చేసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పురుషోత్తంరావుపై నియోజకవర్గ ప్రజలకు నేటికీ అభిమానం ఉండడం ఆయన మంచితనానికి నిదర్శనమన్నారు. ప్రజాబంధు ఫౌండేషన్ పేరుతో ప్రతి ఏటా సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని, ఇప్పటి వరకు 8 వేల మందికి లయన్స్ క్లబ్ సహకారంతో ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయించినట్లు తెలిపారు. ఈ వైద్యశిబిరానికి 20 మంది ప్రత్యేక వైద్య నిపుణులు రాగా వారు ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. అవసరమైన వారికి ఉచితంగానే రక్త, మూత్ర పరీక్షలతో పాటు ఎక్స్‌రే, సీటీ స్కాన్, అల్ట్రాసౌండ్, ఈసీజీ, 2డి ఇకో పరీక్షలు కూడా నిర్వహించారు. ఈ శిబిరానికి వచ్చిన వైద్యులను ఎమ్మెల్యే హరీష్‌బాబు సన్మానించారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ సీతారాం నాయక్, పలువురు వైద్యనిపుణులు పాల్గొన్నారు.



ప్రధాన రోడ్లపై.. ప్రమాదపు చింత

- రహదారిపైన అడ్డంగా నిలుస్తున్న పశువులు
- ఇబ్బందులు పడుతున్న వాహనదారులు
- తరచూ ప్రమాదాలు.. పట్టించుకోని అధికారులు



నవతెలంగాణ-చింతలమానేపల్లి

మండలంలో మూగజీవాలు విచ్చలవిడిగా సంచరిస్తున్నాయి. ఎక్కడ పడితే అక్కడ తిష్టవేసి అడ్డంకులు కల్పిస్తున్నాయి. పశువులు రహదరిపై నిద్రిస్తుండటంతో పాటు గంటల కొద్దీ స్థిరంగా నిలిచి ఉండటం, రాకపోకలు సాగించకుండా అడ్డంగా ఉండటంతో వాహనచోదకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వీటి సంరక్షణపై యజమానులకు ఎలాంటి శ్రద్ధ లేకుండా పోయింది. చింతలమానేపల్లి మండల కేంద్రంతో పాటు మండలంలోని ఆడేపెల్లి, డబ్బా ఎక్స్ రోడ్, దింద, గూడెం, బూరెపల్లి, రంన్‌వెల్లి, గంగాపూర్, రుద్రాపూర్ తదితర గ్రామాల్లో మూగజీవాల సంతతి అధికంగా ఉంది. ఆవులు, గేదెలు, మేకలు, గొర్రెలు, కుక్కలు, పందులు తదితర రకాల మూగజీవాలు గణనీయంగా వృద్ధి చెందాయి. ప్రస్తుతం గ్రామాల్లోని పంట పొలాల్లో పంటలు సాగు కాకపోవడంతో రైతులు పశువుల సంరక్షణ పట్టించుకోవడం లేదు. ఏటేటా ఉత్పన్నమవుతున్న వర్షాబావ పరిస్థితులతో రెండు, మూడేండ్ల నుంచి వ్యవసాయం అంతంత మాత్రంగానే సాగవుతోంది. దీంతో అన్నదాతల్లో నైరాశ్యం నెలకొని పంటల సాగులో తనతో పాటు పాలుపంచుకునే పశువులను గాలికి వదిలేస్తున్నారు. దీంతో మూగజీవాలు రహదార్లపై గుంపులు గుంపులుగా ఉంటున్నాయి. మేకలు, గొర్రెలు, గేదెల పరిస్థితి కూడా అలాగే తయారైంది. ఇక పందులు, కుక్కల సంగతి వేరే చెప్పనవసరం లేదు.

రాకపోకలకు ఆటంకాలు..

రహదారులపై వాహనాల రాకపోకలు జరుగుతుంటాయి. పశువులను కట్టడి చేయడంలో నిర్లక్ష్యం వహించడం వల్ల చాలా మట్టుకు రాత్రిపూట పశువులు రహదారులపై నిద్రిస్తున్నాయి. పశువులు పగటి పూట గుంపులు, గుంపులుగా రహదారుల వెంట తిరుగుతున్నాయి. మూగజీవాలు రోడ్లపైకి రావడంతో నిత్యకృత్యంగా రాకపోకలు సాగించే వాహనచోదకులు ఇబ్బందులకు గురవుతున్నారు. కొన్ని సందర్భాల్లో వాహనాచోదకులు చీకట్లో మూగజీవాలను ఢీకొట్టుతున్నారు. గతంలో కర్జెల్లి గ్రామంలో ప్రధాన రహదారిపై కంకర టిప్పర్ ఢీ కొట్టటంతో పశువు మరణించిన ఘటనలు కూడా ఉన్నాయి. కార్జెల్లి, గూడెం, రవీంద్ర నగర్-1, రవీంద్ర నగర్-2, కార్జెల్లి, గూడెం నుండి మహారాష్ట్రకు వెళ్లే ప్రధాన రహదారులపై మూగజీవాల సంచారం అధికంగా ఉంటోంది. అదేపల్లి ప్రాంతంలో పశువులు వాహనాలకు మొబైల్ స్పీడ్ బ్రేకర్లుగా తయారయ్యాయి.

పట్టించుకోని అధికారులు...

రహదారులపై ఇష్టారాజ్యంగా తిరుగుతున్న మూగజీవాలను నియంత్రించడంలో ప్రభుత్వ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. వాహనచోదకులు, ప్రజలు వీటి వల్ల ప్రమాదాలకు గురవుతున్నా అధికారులు శ్రద్ధపెట్టడం లేదు. వాస్తవానికి అడ్డూ, అదుపు లేకుండా తిరుగుతున్న ఆవులు, గేదెలు, ఎద్దుల యాజమానులకు నోటీసులు జారీచేసి అపరాధ రుసుం వసూలు చేయాల్సి ఉంటుంది. అయిన సంబంధిత శాఖ అధికారులు పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రభుత్వ హామీ నెరవేర్చాలి



నవతెలంగాణ-ఆసిఫాబాద్

పేద ఆడపిల్లలకు కల్యాణ లక్ష్మీ వరమని అటువంటి పథకానికి ప్రస్తుత ప్రభుత్వం ఇచ్చిన హామీ నెరవేరుస్తూ తులం బంగారం ఇవ్వాలని ఎమ్మెల్యే కోవ లక్ష్మి డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లింగాపూర్ మండలానికి చెందిన 65 మంది కల్యాణ లక్ష్మీ లబ్ధిదారులకు గాను 40 మందికి చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేదింటి ఆడబిడ్డలకు కల్యాణ లక్ష్మి ఎంతగానో పనిచేస్తుందన్నారు. ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కల్యాణ లక్ష్మీ చెక్కులతో పాటు తులం బంగారం అందజేయాలన్నారు. ప్రభుత్వం ఏర్పడి తొమ్మిది నెలలు పూర్తయిన ఇంకా దీనిపై నిర్ణయం తీసుకోకపోవడం దారుణమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం నూతన పథకాన్ని అమల్లోకి తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో సంబంధిత శాఖ అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

అలరించిన ముగ్గుల పోటీలు



నవతెలంగాణ-కాగజ్‌నగర్

కాగజ్‌నగర్ పట్టణంలోని భజరంగ్ యూత్ గణేష్ మండలి వద్ద ఆదివారం నిర్వహించిన ముగ్గుల పోటీలు అలరించాయి. ఈ పోటీలకు అధిక సంఖ్యలో మహిళలు హాజరై ముగ్గులను వేశారు. అనంతరం పోటీల విజేతలకు గణేష్ మండలి నిర్వాహకులు బహుమతులు అందించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఇగురపు సాయితేజ, నక్క శ్రీనివాస్, గోగర్ల నరేష్, ఆర్ సాయి, మహేందర్ పాల్గొన్నారు.

ఘనంగా ఇంజనీర్స్ డే వేడుకలు



నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లా కేంద్రంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఇంజనీర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. క్లబ్ అధ్యక్షుడు ఉబేద్ బిన్ యహియా(తారీక్) నేతృత్వంలో ఇంజనీర్లు శశిధర్, హ్యూమన్ అలీలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్ణాటకలోని కుగ్రామంలో పుట్టిన మోక్షగుండం విశ్వేశ్వరయ్య దేశంలోని అనేక నదులపై ఆనకట్టలు వంతెనలు కట్టి నీటిపారుదల సౌకర్యాలు కల్పించడంతో పాటు తాగునీటి సౌకర్యాలు కల్పనకు కృషిచేసి దేశవ్యాప్తంగా ఎంతో ఖ్యాతి పొందారన్నారు. ఆయన పుట్టినరోజున జిల్లాలో సేవ చేస్తున్న ఇంజనీర్లను సన్మానించడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో లైన్స్ క్లబ్ డైరెక్టర్ రావుల వినేష్, సభ్యులు పాల్గొన్నారు.

గణేష్ నిమజ్జన ఏర్పాట్ల పరిశీలన



నవతెలంగాణ-కాగజ్‌నగర్

కాగజ్‌నగర్‌లో ఈ నెల 17న నిర్వహించే గణేష్ నిమజ్జన ఏర్పాట్లను ఆదివారం జిల్లా ఎస్పీ డీవీ. శ్రీనివాస్‌రావు పరిశీలించారు. పెద్దవాగు వద్ద జరుగుతున్న ఏర్పాట్లను ముందుగా ఎస్పీ పరిశీలించారు. అనంతరం పట్టణంలోని పలు ప్రాంతాలను పరిశీలించి, నిమజ్జనం రోజు అధికారులు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వారికి వివరించారు. ఆయనతో పాటు కాగజ్‌నగర్ డీఎస్పీ రామానుజం, టౌన్ సీఐ టి శంకరయ్య, తహసీల్దార్ కిరణ్, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

పద్మశాలి సంఘం ఎన్నికలకు ఏర్పాట్లు

నవతెలంగాణ-కాగజ్‌నగర్

పట్టణ పద్మశాలి సంఘం ఎన్నికల నిర్వహణకు సంబంధించి అధికారులను ఆదివారం నియమించినట్లు ఆ సంఘం పట్టణ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దాసరి వెంకటేష్, కొంగ సంపత్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పదవీ కాలం త్వరలోనే ముగియనున్నందున మళ్లీ ఎన్నికలు నిర్వహించేందుకు ఎన్నికల అధికారులుగా బూర సమ్మయ్య, గడదాసు నారాయణ, దాసరి శ్రీకాంత్‌ను నియమించినట్లు తెలిపారు. పద్మశాలి సంఘంలో సభ్యత్వం ఉన్న వారే ఎన్నికలలో ఓటు వేసే అవకాశం ఉంటుందని, రహస్య బ్యాలెట్ పద్ధతిలో ఈ ఎన్నికలను ఎన్నికల అధికారులు నిర్వహిస్తారని వారు తెలిపారు.

అట్టహాసంగా క్రీడ పోటీలు

నవతెలంగాణ-రెబ్బెన

డబ్ల్యూపీఎస్, జీఏ 91వ వార్షిక క్రీడ పోటీలలో భాగంగా గోలేటిలోని ఆయా డిపార్ట్‌మెంట్లలో చెస్, క్యారం, కల్చరర్స్ గేమ్స్ పోటీలను ఎస్ఓ టూ జీఎం రాజమండ్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటల్లో గెలుపొటములు సహజమన్నారు. పోటీల్లో ప్రతిభ చాటి కోల్ ఇండియా స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతి, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ కె కిరణ్, జనరల్ కెప్టెన్ జీకే చంద్రకుమార్ పాల్గొన్నారు.

వేమన యూత్ ఆధ్వర్యంలో కబడ్డీ పోటీలు

నవతెలంగాణ-వేమనపల్లి



మండల కేంద్రంలో గణపతి నవరాత్రుల సందర్భంగా వేమన యూత్ గణేష్ మండలి ఆధ్వర్యంలో జరుగుతున్న ఉమ్మడి జిల్లా స్థాయి కబడ్డీ పోటీలను బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కోళి వేణుమాధవ్ రావు ప్రారంభించారు. అనంతరం క్రీడాకారులకు స్వాగతం పలికారు. వేమన యూత్ ఆధ్వర్యంలో జరుగుతున్న అన్నదాన కార్యక్రమంలో కార్యకర్తలతో పాల్గొని స్వయంగా వడ్డించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కుబిడే మధుకర్, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ కుబిడే వెంకటేష్, మండల నాయకులు పురాణం లక్ష్మీ కాంత్, యువ నాయకులు ఉప్పులపు సాయి, మాజీ సర్పంచ్‌లు కొండగొర్ల బాపు, బోర్కుటి సంతోష్, మొండి పాల్గొన్నారు.

మురుగు కాల్వలు ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-జన్నారం



మండలంలోని మొర్రిగూడ గ్రామపంచాయతీ పరిధిలోని తిరుమన్ గూడెంలో మురుగునీటి కాల్వలు ఏర్పాటు చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు. ఆ కాలనీలో మురుగునీరు కాల్వలు లేకపోవడంతో ఇళ్లలో నుంచి వచ్చిన నీరు రోడ్లపై ప్రవహించి రోడ్డంతా చిత్తడిగా, బురద మయంగా మారుతుందన్నారు. గుంతలుగా ఏర్పడి వాటిపై ఈగలు దోమలు వాలి, మలేరియా, టైఫాయిడ్ డెంగ్యూ వంటి ప్రాణాంతక వ్యాధులు వస్తాయని ఆందోళన చెందుతున్నారు. అధికారులు స్పందించి వెంటనే ఆ గూడెంలో రోడ్డుకు ఇరువైపులా మురుగునీటి కాలువలు ఏర్పాటు చేయాలని ఆ గూడెం వాసులు కోరుతున్నారు.

వర్గీకరణ కమిటీ ప్రజాస్వామ్యానికి విరుద్ధం



నవతెలంగాణ-నస్పూర్

ఎస్సీ వర్గీకరణ పేరుతో కమిటీ వేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని జాతీయ మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు పాలితం శంకర్, జై భీమ్ సైనిక్ దళ్ రాష్ట్ర కన్వీనర్ ఆశాధి పురుషోత్తం అన్నారు. ఆదివారం శ్రీరాంపూర్ ఏరియాలోని విశ్వశాంతి హై స్కూల్‌లో నియోజకవర్గ అధ్యక్షుడు గరిసే రామస్వామి అధ్యక్షతన నస్పూర్ పట్టణ జాతీయ మాల మహానాడు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ వర్గీకరణ అమలు కోసం తెలంగాణ ప్రభుత్వం నియమించిన మంత్రుల కమిటీని వెంటనే ఉప సంహరించుకోవాలని, ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితిగా డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. వర్గీకరణ అమలు కోసం మంత్రుల కమిటీ ఏర్పాటు చేయడాన్ని వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి తీవ్రంగా ఖండిస్తోందని, ఎస్సీల అభిప్రాయాన్ని సేకరించకుండా వర్గీకరణ అమలు పేరుతో కమిటీ వేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధం అని అన్నారు. ఇది ఏకపక్షంగా ఉన్న ఈ మంత్రుల కమిటీతో తెలంగాణలో మాల, మాల ఉప కులాలకు ఏమాత్రం న్యాయం జరగదని, ఏ ఒక్క మాల మంత్రి లేకుండా కమిటీని ఎలా నియస్తారని ప్రశ్నించారు. మంత్రుల కమిటీ లోనే మాలలకు అన్యాయం జరిగిందని, మంత్రుల కమిటీలో మాల మంత్రి ఎందుకు లేరని ప్రశ్నించారు. ఏకంగా మంత్రుల కమిటీ లోనే మాలలకు అన్యాయం జరిగితే ఇక ఈ కమిటీ మాల సమాజానికి ఎలా న్యాయం చేస్తుందని, అసలు మాల మంత్రి భాగస్వామ్యం లేని ఈ కమిటీని మేము స్వాగతించడం లేదని అన్నారు. ఒక రెడ్డి, ఒక మాదిగ, ఒక ఎస్టీ, ఒక బీసీ, ఒక బ్రాహ్మణ సామాజిక వర్గాలకు చెందిన మంత్రులు ఉన్నారు కాని మాల సామాజిక వర్గం నుంచి మంత్రి కమిటీలో ఎందుకు లేరని దానికి సమాధానం తెలిపాలని అన్నారు. ఇది మాలలకు జరిగిన అన్యాయమేనని, కాబట్టి ఈ మంత్రుల కమిటీని స్వాగతించే ప్రసక్తే లేదని తెలిపారు. వర్గీకరణ కోసం ప్రభుత్వం డబ్బులు ఖర్చు పెట్టి, దగ్గరుండి కథ నడిపించిన దామోదర్ రాజనర్సింహ కమిటీలో ఉండగా మాలలకు ఎలా న్యాయం జరుగుతుందని, అసలు ప్రభుత్వం ఏకపక్షంగా వర్గీకరణ అమలు చేయాలనుకున్నప్పుడు మంత్రుల కమిటీ ఎందుకని, ఇదంతా మాలలను, మాల ఉప కులాలను మోసం చేయడానికే రేవంత్ రెడ్డి ప్రభుత్వం కంకణం కట్టుకున్నట్టు స్పష్టంగా కనిపిస్తుందని ఆరోపించారు. కాబట్టి ఈ కమిటి స్థానంలో న్యాయమూర్తి తో కమిషన్ వేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ లో మాదిగల జనాభా కంటే మాల, మాల ఉప కులాల జనాభా ఎక్కువగా ఉందని, ఉత్తమ్ కుమార్ రెడ్డి కమిటీతో మాలలకు అన్యాయం జరుగుతుందని, ఈ మంత్రుల కమిటీని రద్దు చేసి సిట్టింగ్ న్యాయమూర్తి నేతృత్వంలో కమిషన్ వేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి సొల్లు శ్రీనివాస్, జై భీమ్ సైనిక్ దళ్ జిల్లా అధ్యక్షులు ఎర్రోళ్ల నరేష్, చెవుల వాసు, దొంత మురళి, అనిల్, బత్తుల స్వామి, చీదురు సంతోష్, డి పోషం, టి శ్యాముల్, రత్నయ్య, విటల్, అశోక్ కుమార్ పాల్గొన్నారు.

ఆదర్శ యూత్ అధ్వర్యంలో ఉచిత కంటి పరీక్ష శిబిరం

నవతెలంగాణ-లక్షెట్టిపేట

పట్టణంలోని 9వ వార్డుకు చెందిన ఆదర్శ యూత్ సభ్యులు గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా లక్ష్మి శ్రీ విజన్ ఐ కేర్, ఉత్కూర్ నేత్ర వైద్య సహాయ నిపుణులు రాజు సహకారంతో రెండు రోజులు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. రెండు రోజులలో సుమారు 80 మందికి కంటి పరీక్షలు చేయించారు. ఈ సందర్భంగా యూత్ సభ్యులు మాట్లాడుతూ దైవ భక్తితో పాటు సామాజిక సేవ చేయాలనే ఉద్దేశంతో ఈ శిబిరం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. యువత సమాజం పట్ల బాధ్యత అవగాహన ఏర్పరచుకుని ప్రజలకు ఉపయోగపడే సామాజిక కార్యక్రమాల్లో పాల్గొంటే సమాజం ముందుకు వెళుతుందని తెలిపారు. ఈ శిబిరం పెట్టడానికి అడిగిన వెంటనే ఒప్పుకుని మాకు సహకరించిన లక్ష్మి శ్రీ విజన్ ఐ కేర్ నేత్ర వైద్య సహాయ నిపుణులు రాజుకి ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు అయిల్ల విజయ్, దర్శనాల వంశీ, దర్శనాల జనార్ధన్, దర్శనాల రవితేజ, అరెల్లి ప్రవీణ్, శనిగారపు ప్రవీణ్, అడ్లూరీ సిద్ధు, దర్శనాల నవీన్, గణేష్ కముటం, వంశీ, సాయి తేజ, శనిగరపు సన్ని, గితేష్, బానుప్రసాద్, అఖిల్, ఆశిష్, అభిరామ్, వంశీ, కోటేష్, జీవన్, వెంకటేష్, అక్షయ్, బన్నీ పాల్గొన్నారు.

మసీదుల్లో సీసీ కెమెరాల పరిశీలన

నవతెలంగాణ-లక్షెట్టిపేట

పట్టణంలోని ఐదు మసీదులో ఏర్పాటు చేసిన 20 సీసీ కెమెరాలను స్థానిక ఎస్ఐ పి సతీష్ ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ నేరాలను అదుపు చేయడంలో సీసీ కెమెరాలు చాలా ఉపయోగపడతాయని అన్నారు. ఒక్క కెమెరా వంద మంది పోలీసులతో సమానమని పట్టణంలో ప్రతి వాడలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. పోలీస్ శాఖ వారి సూచనల మేరకు ప్రతి మసీదులో కెమెరాలను ఏర్పాటుకు సహకరించిన ముస్లీమ్ మైనార్టీలకు ఎస్ఐ అభినందించారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ కమిటీ అధ్యక్షుడు షాహిద్ ఆలీ, ప్రధాన కార్యదర్శి నవాబ్ ఖాన్, చాంద్, ఇలియాస్ ఖాన్, షెబ్బు, ఇర్ఫాన్, ఆఫ్రిద్, జమెల్, మస్రద్, అజ్జు, ఇర్ఫాన్, ఆఫ్రిద్, కలీం, జమీర్ పాల్గొన్నారు.

కిష్టాపూర్‌లో కుంకుమ పూజ

నవతెలంగాణ-జన్నారం

మండలంలోని కిష్టాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద మహిళలతో కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు. వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆదివారం వినాయక మండపం వద్ద మహిళలతో వేద పండితులు కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బండారి స్వామి, దుర్గం రమేష్, బండారి శ్రీధర్, ఐరాగడ్డ సాయి, రామటెంకి సతీష్, బోర్లకుంట ప్రవీణ్, తాళ్ల పెల్లి గంగమల్లు, గవ్వల పోషన్న, మహిళలు పాల్గొన్నారు.

ఆదమరిస్తే ఆస్పత్రి పాలే..!

• విజృంభిస్తున్న జ్వరాలు
• జాగ్రతలు పాటించాలంటున్న వైద్యులు

నవతెలంగాణ-జైపూర్

ఎక్కడ చూడు జ్వరాలు..వైరల్ జ్వరాలతో పాటు చికెన్ గున్యా, డెంగ్యూ జ్వరాలతోఇబ్బందులు తప్పడం లేదు..వర్షాకాలం ఆరంభానికి ముందు నుండే వైద్య ఆరోగ్యశాఖ అప్రమత్తమైనా జ్వరాల వ్యాప్తి కొనసాగుతోంది. దోమ చిన్న ప్రాణి అలాగని నిర్లక్ష్యం చేస్తే ప్రాణాలకే ప్రమాదం తెచ్చి పెడుతుంది. ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటే తప్పా ప్రానాపాయం నుంచి బయటపడలేము. దోమల నియంత్రణకు సమిష్టిగా చర్యలు తీసుకుంటే వ్యాదుల భారిన పడకుండా ఉంటారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం, వ్యక్తిగత పరిశుభ్రత పాటించడంతో సీజనల్ వ్యాదుల నుంచి రక్షణ పొందుతారు. ఇంటి పరిసరాల్లో ఎక్కడ కూడా నీరు నిల్వకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. డెంగ్యూ దోమ మురికి నీటిలో ఉండదు పరిశుభ్రమైన నీటి నిల్వలోనే ఉంటుంది. ఈ క్రమంలో ఇంటి చుట్టు ఎక్కడ కూడ నీరు నిల్వ ఉండకుండా చూసుకోవడంతో పాటు కూలర్లు, పాత సామాన్లు, ప్లాస్టిక్ వస్తువులు, అవసరం లేనటువంటి వస్తువులు ఉంటే వర్షపు నీరు నిలిచి అందులో డెంగ్యూ దోమలు వృద్ధి చెందే అవకాశం ఉంటుందని గ్రామాల్లో అధికారులు అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. ఎడీస్ ఈజిప్టి దోమ కాటు వల్ల డెంగ్యూ జ్వరం వస్తుంది. ఈ దోమ 3 రోజుల వ్యవదితో లార్వా నుండి ప్యూబాగా మారుతుంది. డెంగ్యూ జ్వరానికి ప్రత్యేకమైన చికిత్స లేదు కాబట్టి నివారించుకోవడం ఒక్కటే మార్గమని వైద్యులు తెలుపుతున్నారు.

డెంగ్యూ లక్షణాలు

డెంగ్యూ జ్వరం వచ్చిన వారిలో తీవ్రమైన తల నొప్పి, తీవ్రమైన జ్వరం ఉంటుంది. శరీరంపై దద్దుర్లు, ఒక సంధర్భంలో చర్మం ద్వార రక్తస్రావం అయ్యే అవకాశం ఉంటుంది. అదేవిధంగా కండరాలు, కీళ్ల నొప్పులు, ఆకలి మందగించడం ఈ కారణంగా ప్రాణాలకు ముప్పు కలిగే అవకాశం ఉంటుంది. దోమలను నిర్మూలించడం.. దోమకాటు నుండి రక్షించుకోవడం.. దోమలు కుట్టకుండా మనకు మనం అప్రమత్తంగా ఉండటం మనకు మన తోటి వారికి మంచిది.



ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వైద్యం కోసం వచ్చిన వ్యాధిగ్రస్తులు

వైరల్ జ్వరాలే అత్యధికం

ముస్తాఫా, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు జైపూర్



జైపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో వైరల్ జ్వరాలు అత్యధికంగా నమోదవుతున్నాయి. చికెన్ గున్యా, మలేరియా జ్వరాలు కూడా తక్కువగా కన్పిస్తున్నాయి. వర్షాకాలం ఆరంభం నుంచి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో నర్సింగాపూర్(ఎస్) ముదిగుంట, పెగడపల్లి, గంగిపల్లి, మిట్టపల్లి, ఎల్కంటి, కానుకూరు గ్రామాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి వైద్య సేవలు అందించడం జరిగింది. అదేవిధంగా భీమారం ఉప ఆరోగ్య కేంద్రం పరిధిలో భీమారం, మద్దికల్, పోలంపల్లి, దాంపూర్, భూర్గుపల్లి, ఖాజీపల్లి గ్రామాల్లో వైద్య శిభిరాలు ఏర్పాటు చేశాం. 2023 సంవత్సరంలో మలేరియా కేసులు నమోదు కానప్పటికీ భీమారం, ముదిగుంట, కానుకూరు, పోలంపల్లి గ్రామాల్లో ఒక్కొక్క డెంగ్యూ జ్వరం నమోదైంది. 2024 సీజన్‌లో భీమారం సబ్ సెంటర్ పరిధిలో రెండు డెంగ్యూ జ్వరాలుగా గుర్తించాము. డెంగ్యూ జ్వరం వచ్చిన వారికి అందుబాటులో వైద్య సేవలు అందిస్తున్నాం.

సీతారాం ఏచూరి మృతి తీరని లోటు

• సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యుడు పైళ్ల ఆశయ్య



నవతెలంగాణ-మంచిర్యాల

సీపీఐ(ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మరణం కమ్యూనిస్టు ఉద్యమానికి, యావత్ దేశ రాజకీయాలకు తీరని లోటని ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు పైళ్ల ఆశయ్య అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని చార్వాక ట్రస్ట్ హాల్‌లో ఏర్పాటు చేసిన సీతారాం ఏచూరి సంతాప సభలో పాల్గొని మాట్లాడారు. విద్యార్థి దశ నుంచి విద్యార్థి ఉద్యమంలో తనదైన శైలిలో జేఎన్యు విశ్వవిద్యాలయంలో మూడుసార్లు అధ్యక్షుడిగా గెలుపొందారు. వైస్ ఛాన్స్‌లర్‌గా ఉన్న ఇందిరాగాంధీ రాజీనామా చేయాలని తన ఇంటికి విద్యార్థులతో కలిసి ర్యాలీగా వెళ్లి ఐరన్ లేడీగా పేరు ఉన్న ఇందిరాగాంధీని తమ ముందే రాజీనామా చేయాలని డిమాండ్ చేసిన నాయకులు సీతారాం ఏచూరి అని కొనియాడారు. యూపీఏ వన్ మొదటి ప్రభుత్వంలో కామన్ మినిమం ప్రోగ్రాం రూపొందించడంలో కీలకపాత్ర వహించారని, విదేశీ కమ్యూనిస్టులతో అభినవ సంబంధాలు కొనసాగించాలని పార్లమెంటు సభ్యుడిగా పది సంవత్సరాలు సేవలందించాలని తెలిపారు. సిద్ధాంత విభేదాలు మరిచి పార్టీలకు అతీతంగా అన్ని పార్టీలతో ప్రశంసలు అందుకున్నారు. బ్రతికుండగానే దేశానికి సేవ చేయడం కాకుండా మరణించిన కూడా తన దేహాన్ని మెడికల్ కళాశాలకు అప్పగించి అందరికీ ఆదర్శంగా నిలిచిన గొప్ప కమ్యూనిస్టు నాయకుడు సీతారాం ఏచూరి అని పేర్కొన్నారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సంకె రవి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు జి ప్రకాష్, నాయకులు ప్రేమ్ కుమార్, మహేష్ మోహన్, నరసింహారావు, హనుమంత్‌రెడ్డి, గంగాధర చారి, కుమారస్వామి పాల్గొన్నారు.

మినిస్టీరియల్ సిబ్బంది సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-నస్పూర్



సింగరేణి వ్యాప్తంగా ఆఫీసులలో పనిచేస్తున్న మినిస్టీరియల్ సిబ్బంది సమస్యలు పరిష్కరించాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్(సీఐటీయూ) శ్రీరాంపూర్ ఏరియా అధ్యక్షుడు గుల్ల బాలాజీ అన్నారు. ఆదివారం శ్రీరాంపూర్ ఏరియాలోని సీఐటీయూ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. జూనియర్ అసిస్టెంట్ నోటిఫికేషన్ ఇచ్చి ఇప్పటివరకు పరీక్ష తేదీని చెప్పకపోవడంతో కార్మికులు అయోమయానికి గురవుతున్నారని, వెంటనే పరీక్ష నిర్వహించే తేదీని తెలియజేసి పరీక్షలు వెంటనే నిర్వహించి సిబ్బంది కొరతను తగ్గించాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా ఆఫీసు సిబ్బందికి పాత కుర్చీలను ఉపయోగించడం ద్వారా అనారోగ్య పాలవుతున్నారని, సరైన కొత్త ఫర్నిచర్‌ను ఏర్పాటు చేసి, పాతకాలపు ప్రింటర్ల స్థానంలో కొత్త డిజిటల్ స్కానర్ కం ప్రింటర్లను ప్రతి సెక్షన్‌లో ఏర్పాటు చేయాలన్నారు. సీఎం పీఎఫ్ చిట్టీలను సకాలంలో ఇప్పించే విధంగా చూడాలని, ప్రతి ఆఫీసులో క్యాబిన్లు ఏర్పాటు చేయాలని ఆఫీసుల నిర్వహణ నిమిత్తం ఉన్న డెలిగేషన్ పవర్‌ను కూడా ప్రస్తుత ధరలకు అనుగుణంగా పెంచాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బ్రాంచ్ నాయకులు కస్తూరి చంద్రశేఖర్, వెంగళ శ్రీనివాస్, ఎం శ్రీధర్, శైల శ్రీనివాస్, సిరికొండ శ్రీనివాస్, శ్రీపతి బానేష్, కేసిపెద్ది శ్రీనివాస్, మిడివెల్లి శ్రీనివాస్, పెరుక సదానందం, తోడే సుధాకర్ పాల్గొన్నారు.

ముస్లిం మైనార్టీల ఆధ్వర్యంలో అన్నదానం



నవతెలంగాణ-లక్షెట్టిపేట

పట్టణంలోని కోర్టు వద్ద ఏర్పాటు చేసిన శివ గణేష్ మండపం వద్ద ముస్లిం మైనారిటీలు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాని పట్టణ సీఐ అల్లం నరేందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. కులమతాలకు అతీతంగా సోదర భావంతో గణేష్ మండపం వద్ద ముస్లీమ్ మైనార్టీలు అన్నదాన వితరణ ఏర్పాటుచేయడం గొప్పవిషయం అన్నారు. పట్టణంలో ప్రతి ఏటా శివరాత్రి, గణేష్ నవరాత్రులలో ముస్లీమ్ మైనారిటీలు చేసే సేవలను అభినందించారు. నిరంతరం ఇలానే కొనసాగాలని అందరూ ఐక్యతతో ఉండి రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలవాలని కోరారు. అనంతరం మండపంలో అందరితో కలిషి పూజలు నిర్వహించి నారాయణ సేవలో (అన్నదానంలో) పాల్గొని వడ్డన చేశారు. ఈకార్యక్రమంలో సీఐతో పాటు ఎస్ఐ పి సతీష్, మైనార్టీ అధ్యక్షుడు సయ్యద్ షాహిద్ ఆలీ, ప్రధాన కార్యదర్శి నవాబ్ ఖాన్, ముస్లీమ్ మైనారిటీ యువకులు అన్వర్, షెఫీ, షాహిద్, జావిద్, హఫీజ్, షాజిద్, హాసాద్, బిలాల్, ఇంతియాజ్, ఎజాస్, హాజి, సమీదుస్‌తో పాటు కమిటీ సభ్యులు కట్ల చంద్రయ్య, పారువెల్లి శ్రీనివాస్, బుద్దే సత్యం, దండే శ్రీనివాస్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

గుర్తింపు లేని వ్యక్తులను బ్యాంకులోకి అనుమతివ్వొద్దు

• మంచిర్యాల సీఐ ఆర్ బన్సీలాల్



నవతెలంగాణ-మంచిర్యాల

బ్యాంకులు, ఇతర ప్రయివేట్ ఫైనాన్స్ సంస్థలు నిర్వాహకులు గుర్తింపు లేని వ్యక్తులను వారి ఆఫీస్ లోనికి అనుమతించకూడదని మంచిర్యాల పట్టణ సీఐ ఆర్ బన్సిలాల్ సూచించారు. ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మంచిర్యాల హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ సిబ్బంది ఇచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టి నిందుతుడిని అదుపులోకి తీసుకొని వివరాలు తెలియజేశారు. ఈ నెల 3వ తేదిన బ్యాంక్‌లోకి అనుమానస్పదంగా ఉన్న వ్యక్తి వచ్చి క్యాష్ కౌంటింగ్ మిషన్‌లు రిపేర్ చేస్తామని తెలిపి బ్యాంక్ సిబ్బంది అనుమతితో మిషన్ రిపేర్ చేసినట్లు నటించి రూ. 50 వేలు తీసుకొస్తే చెక్ చేస్తా అని చెప్పాడు. అతని మాటలు నమ్మిన బ్యాంక్ సిబ్బంది రూ.50 వేలు తెచ్చి ఇచ్చి వారి పనిలో నిమగ్నమయ్యారు. గమనించిన నిందితుడు రూ.50 వేలు తీసుకొని బ్యాంక్ సిబ్బంది కళ్ళు గప్పి అక్కడి నుండి పారి పోయాడు. గమనించిన బ్యాంక్ సిబ్బంది మోసపోయామని గ్రహించి మంచిర్యల పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయాగ విచారణలో భాగంగా నిందితుడిని అదుపులోకి తీసుకొని విచారించగ అతని పేరు రోహిత్ బాబు లాల్ ప్రకాష్(30) సికింద్రాబాద్‌లో నివాసం ఉంటూ టెక్నీకల్ పని నేర్చుకొని పలు చోట్ల తన కుటుంబ సభ్యులుతో కలిసి ప్రింటింగ్ మిషన్‌లు రిపేర్ చేసే వాడని, కొద్ది రోజుల తరువాత అతనికి ఉన్న సాంకేతిక పరిజ్ఞానంతో మెదక్, మంచిర్యాలలో ఇలాంటి తరహా చోరీలకు పాల్పడినట్లు తెలిపారు. దొంగిలించిన సొమ్మును జల్సాలకు ఉపయోగించే వాడని తెలిపారు. నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు.

ప్రశాంత వాతావరణంలో శోభాయాత్ర సాగాలి

• మందమర్రి సీఐ శశిధర్ రెడ్డి

నవతెలంగాణ-మందమర్రి

గణేష్ నిమజ్జన శోభాయాత్రను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని మందమర్రి సీఐ శశిధర్‌రెడ్డి గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులకు సూచించారు. నిమజ్జనం సందర్భంగా సర్కిల్ పరిధిలోని గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులకు సీఐ పలు సూచనలు ఇచ్చారు. కమిటీ సభ్యులు పోలీసుల నియమాలు కచ్చితంగా పాటించాలన్నారు. డీజేలకు అనుమతి లేదని, విగ్రహాలను తీసుకువెళ్లే వాహనాలపై మద్యం సేవించిన వారిని అనుమతించకూడదని అన్నారు. రెచ్చగొట్టే నినాదాలు చేయడం, ప్రార్థన స్థలాల దగ్గర ఊరేగింపు ఆపడం చేయరాదన్నారు. కనుల పండుగగా జరుగు నిమజ్జన యాత్రను ప్రతి ఒక్కరు భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ఎవరు కూడా ఇతర భక్తులకు కానీ సామాన్య ప్రజానీకానికి ఇబ్బందులు కలిగేలా ప్రవర్తించరాదని తెలిపారు. నిమర్జనానికి వీలైనంత త్వరగా బయలుదేరాలని, వాహనాలపై పరిమితికి మించి వెళ్లకూడదని తెలిపారు. ఊరేగింపు సమయంలో కరెంటు తీగలను గమనించి వాహనాన్ని నడపాలని, రోడ్లను పూర్తిగా బ్లాక్ చేయకూడదన్నారు. ప్రజలందరూ శోభాయాత్రను శాంతియుతంగా జరుపుకునేందుకు అన్ని శాఖలతో సమన్వయంతో పని చేస్తున్నట్లు తెలిపారు. ప్రధాన రహదారిలో సిసి కెమెరాల ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ కెమెరాలు పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానం చేసినట్లు తెలిపారు. గణేష్ నిమజ్జన శోభాయాత్ర ప్రశాంతంగా జరిగేందుకు పోలీసులకు సహకరించాలని కోరారు.

వికలాంగుడికి వీల్ చైర్ అందజేత



నవతెలంగాణ-లక్షెట్టిపేట

మిట్టపల్లి గ్రామానికి చెందిన దివ్యాంగుడు రాజనాల దేవయ్యకు న్యూ లైఫ్ ప్రేయర్ సొసైటీ అధ్యక్షుడు రవి జోసెఫ్ ఆదివారం వీల్‌చైర్ అందజేశారు. మండలానికి చెందిన దేవయ్య గత రెండు సంవత్సరాల క్రితం రైలు ప్రమాదంలో ఎడమ కాలు, రెండు చేతులు పూర్తిగా విరిగి నిస్సహాయ స్థితిలో ఉన్నాడు. విసయం తెలుసుకున్న రవి జోసెఫ్ ఇటీవల వారిని వారి కుటుంబాన్ని పరామర్శించి విజవాడకు చెందిన అజయ్ కుమార్ సహకారంతో అడ్వకేట్ పాల్ సుధాకర్ చేతులమీదుగా వీల్ చైర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవి జగన్, ఉమాపతి రావ్, జిల్లపెల్లి ప్రభుదాస్, బైరం లింగన్న, చరణ్ తేజ, రమేష్, శ్యామ్, వరలక్ష్మి,హేమలత, లక్ష్మి, రాణి, రాజు, అభి పాల్గొన్నారు.

ప్రత్యేక పూజలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు

నవతెలంగాణ-లక్షెట్టిపేట

పట్టణం గోదావరి రోడ్‌లోగల సాయి గణేష్ మండపంలో 121 రకాల నైవేద్యాల సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజకు మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ గణపతి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పోడేటి శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

